# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :51 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 22-04-2025 | పేజీలు:4 వెల: 2.00


## హైకోర్టులో కేటీఆర్‌కు ఊరట!

హైదరాబాద్,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను హైకోర్టు కొట్టివేసింది.

గతేడాది సెప్టెంబర్‌లో కేటీఆర్‌పై ఉట్నూరు పీఎస్‌లో కేసు నమోదైంది. కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయనపై కేసు నమోదు అయింది.మూసీ ప్రక్షాళణ పేరుతో ప్రభుత్వం 25 వేల కోట్ల కుంభకోణానికి పాల్పడిందని కేటీఅర్ చేసిన ఆరోపణలు తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీశారంటూ కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ ఫిర్యాదు చేశారు. దీంతో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు పోలీసు స్టేషన్‌లో 2024 సెప్టెంబరు 30న కేసు నమోదైంది. కేసును కొట్టివేయాలని కోరుతూ కేటీఆర్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు తాజాగా ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసింది.

## తెలంగాణ తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం..



హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం అని, తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయిందని, కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా మధిరలో మెగా జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఒకేరోజు 5 వేల మందికి ఉపాధి దక్కింది. ఉద్యోగాలు పొందిన వారికి డిప్యూటీ సీఎం భట్టి నియామకపత్రాలు అందజేశారు.మెగా జాబ్ మేళా కార్యక్రమంలో డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ 'తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నదే ఉద్యోగాల కోసం. తెలంగాణ తెచ్చుకున్నాక ఓ కుటుంబానికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉద్యోగాలు ఇస్తున్నాం. బీఆర్ఎస్ హయాంలో పేపర్ లీకేజీలతో సమయం అయిపోయింది. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగులకు పారదర్శకంగా ఉద్యోగాలు కల్పిస్తున్నాం. గత పది సంవత్సరాల్లో నిరుద్యోగులు, ఉద్యోగులు ఫలితాలు సాధించలేకపోయారు. ప్రజా ప్రభుత్వంలో మూడంచల్లో ఉద్యోగాల కల్పిస్తున్నాం. ఒకటి ప్రభుత్వ ఉద్యోగాలు, రెండు బహుళ జాతి సంస్థలకు వనరులు ఏర్పాటు చేసి రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, మూడు ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు రాజీవ్ యువ వికాసం, జాబ్ మేళాలు. 5,000 మందికి యువతకు ఉపాధి కల్పించేందుకు హైదరాబాదులో మరో నాలెడ్జ్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. మధిర జాబ్ మేళా ద్వారా 5,000 మందికి ఒకేరోజు ఉపాధి లభించింది. రాష్ట్ర వనరులు, రాష్ట్ర భవిష్యత్తుకు, జీడీపీ పెరుగుదలకు, కుటుంబానికి, సమాజానికి పెద్ద ఎత్తున యువత ఉపయోగపడాలి. ప్రతి ఆలోచన మంచిది అయితే మంచి ఫలితాలు సాధిస్తారు. యువత మత్తు పదార్థాలు, సంఘవిద్రోహశక్తులకు దూరంగా ఉండాలి. చివరి దశలో తల్లిదండ్రులు బాధపడకుండా యువత చూసుకోవాలి' అని అన్నారు.

## పరిపాలన అంటే అర్థమదే..: ప్రధాని మోదీ

దిల్లీ: తమ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు దేశ ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తును ప్రభావితం చేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదని వ్యాఖ్యానించారు. రాబోయే అవకాశాలను కూడా అంచనా వేయగలగాలని పేర్కొన్నారు. సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "సమగ్ర అభివృద్ధి అంటే దేశంలోని ఏ గ్రామం, కుటుంబం, ఒక్క పౌరుడు కూడా వెనకబడి ఉండకూడదని అర్థం. ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల వెయ్యేళ్ల భవిష్యత్తుపై సానుకూల ప్రభావం చూపుతాయనడంలో సందేహం లేదు. దేశ యువత, రైతులు, మహిళల ఆకాంక్షలు నెరవేర్చుతూ ఉన్నతస్థాయికి ఎదిగేందుకు ఉపయోగపడతాయి. వారి అసాధారణ ఆకాంక్షలు నెరవేర్చడానికి సాధారణంగా కృషి చేస్తే సరిపోదు. అంతే వేగంతో ప్రభుత్వం పని చేయాల్సి ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

ఇది కీలకం..

"టెక్నాలజీ పరుగులు తీస్తున్న ఈ కాలంలో పరిపాలన అంటే వ్యవస్థలను నిర్వహించడం కాదు. కొత్త అవకాశాలు సృష్టించడం. పథకాలు ప్రజలపై ఎంత ప్రభావం చూపుతాయనేది కీలకం. దాని ఆధారంగా నాణ్యమైన పాలన కొనసాగించడం సాధ్యమవుతుంది. ఈ పదేళ్లలో భారత్‌లో ఎన్నో మార్పులు జరిగాయి. పాలన పారదర్శకత, ఆవిష్కరణ ఇలా ఎన్నో రంగాల్లో కొత్త మార్క్‌ను



నెలకొల్పుతోంది" అని అన్నారు. "2023లో జీ20 భారత్ అతిథ్యమిచ్చిన సంగతి తెలిసిందే. నాడు 'జనభాగిదారి' విధానం ఈ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చింది. యావత్ ప్రపంచ దృష్టి మన దేశంపై పడింది. కార్యక్రమాల్లో పాల్గొనడం మాత్రమే కాదు.. పలు కార్యక్రమాలను నడిపించే స్థాయికి మన దేశం చేరింది. అగ్రగామిగా నిలుస్తోంది. ఈసందర్భంగా సివిల్ సర్వెంట్లకు ఓ విజ్ఞప్తి చేయాలనుకుంటున్నా. పేదల సమస్యలను ఓపిగ్గా వినండి. వారితో సున్నితంగా వ్యవహరించండి. వారిని గౌరవించండి. పేదల సమస్య పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలి" అని కోరారు.

## భవిష్యత్ లో వ్యవసాయ రంగాన్ని యాంత్రీకరిస్తాం : మంత్రి తుమ్మల

నిజామాబాద్ 21: భవిష్యత్ లో వ్యవసాయ రంగాన్ని యాంత్రీక రిస్తా మని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు వచ్చే ల పంటల సాగు చేయాల న్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూ చన తోనే నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాట యిందన్నారు. త్వరలోనే రైతు భరోసా రైతు ఖాతా ల్లో వేస్తామని తెలిపారు. సోమ వారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ కళాశాల మైదానంలో రైతు మహోత్సవ కార్యక్రమానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , తుమ్మల నాగేశ్వ రరావు, జిల్లా ఇన్చార్జ్ మంత్రికి జూపల్లి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమం తు, టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యేలు దన్పాల్ సూర్య నారాయణ, పైడి రాకేష్ రెడ్డి, పోచారం శ్రీని వాస్ రెడ్డి, భూపతిరెడ్డి, ఈరవత్రి అనిల్ , జాతీ య బోర్డు చైర్మన్ పల్లె గంగారె డ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ముఖ్య అతి థిలుగా హాజ రయ్యారు.

జిల్లా కు వ్యవసాయ కళాశాల మంజూరు చేస్తాం : మంత్రి తుమ్మల

ఈ సభలో తుమ్మల మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిజామాబాద్ జిల్లా కు వ్యవసాయ కళాశాల మంజూరు చేస్తా మని తెలిపారు. తెలంగాణ లో సాగయ్యేప్రతి పంటకు కనీస మద్దతు ధర అమలు చేస్తామన్నారు షుగర్ ఫ్యాక్టరీలు పునరు ద్ధరి స్తామని మంత్రి తెలిపారు. పసుపు బోర్డు లోరైతులకు ఉపయుక్తంగా కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. ఆర్థికపరంగా ప్రభుత్వానికికష్టాలున్నా రూ 33 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. డ్రిప్ వ్యవసాయం చేసే రైతు లందరికీ ఏదడిగితే అది నిజామాబాదు జిల్లాకు ప్రాధాన్యత ఇచ్చి అం దజేస్తామన్నారు.కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి రాష్ట్రం లో రైతు సంక్షేమ పథకాలకు సహా యం చేయాలని అడి గాం..అందుకు సానుకూల స్పందన వచ్చిందని మంత్రి తుమ్మల తెలిపారు.వడ గండ్ల వానలు తదితర కార ణాల వల్ల నష్టపోయిన రైతులకు పంట నష్టపరి హారం కూడా త్వరలోనే అందజేస్తాం.రైతులు శాస్త్రవేత్తల సూచనలక నుగుణంగా సాగు చేస్తూ రైతు మహోత్సవాన్ని సద్వినియోగం చేసుకోం డని మంత్రి తుమ్మల రైతులని కోరారు. యేటా పంటలను ఎంఎస్ పీకి కొని తక్కువ ధరకు కొని అమ్ము తూ నష్టపోతున్నా రైతు లు పండించే జొన్న, మక్క తదితర ఏ పంటనైనా కొంటామని తెలిపారు. ఆయిల్ ఫాం పంట వేయండి..ప్రభుత్వ సహ కారం ఉంటుంది..24 గంటల్లో కొని 24 గంటల్లో డబ్బులు మీ ఖాతాల్లో వేయిస్తామని మంత్రి తెలిపారు. ఆదాయం ఉన్న పంటలను పండించండి..ప్రకృతి, క్రిమి కీటకాలు వ్యాపార వర్గాలు రైతుల మీద దాడి చేస్తు న్నా వారినిఆదుకునేం దుకు ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు.



పెండింగ్ లో ఉన్న ఎంఎస్పీ, బోనస్ రెండు రోజుల్లో అకౌంట్లో వేస్తాం.: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఎంఎస్పీ, బోనస్ విషయంలో రెండు రోజుల్లో రైతుల అకౌంట్లో అకౌంట్లలో వేస్తమని నీటి పారుదల,సివిల్ సప్లయ్స్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి గన్నీ బ్యాగుల కొరత లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయా జిల్లా కలెక్టర్లను ఆదేశించి ప్రత్యేక చర్యలు చేపడతామన్నా రు. రైతుల్లో చైతన్యం అవగాహన పెంచేందుకు రైతు మహో త్సవం ఏర్పాటని అన్నారు. ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టులకు గత ప్రభుత్వం 1.81 కోట్లు ఖర్చు పెట్టినా ఒక్క ఎకరానికి నీరివ్వ లేదు. ఒకటి రెండు నెలల్లో పనులు ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేస్తా మన్నారు.నెలాఖరులోపు టెండర్లు పిలిచి నిజాం సాగ ర్ పూడిక తీయించి ఆయ కట్టుకు నీరందిస్తామ న్నారు. గుత్ప ఎత్తిపోతల ఎక్స్టెన్షన్ కు నిధులిచ్చి పూర్తి చేస్తాం..చెక్ డ్యాంలు అవసరమైన చోట నిర్మించి పూర్తి చేయిస్తామని ఉత్తంకుమార్ రెడ్డి తెలిపా రు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరందించేలా చర్యలు చేపడుతున్నామని అన్నా రు.సన్నరకం బియ్యం రేషన్ షాపుల ద్వారా ఎక్కడా లేని విధంగా రూ 3 కోట్ల పది లక్షల మందికి తెలంగాణలో ఇస్తున్నా మని తెలిపారు. గత బిఆ ర్ఎస్ లక్ష కోట్లతో మొదలు పెట్టిన కాళేశ్వరం నిరుప యోగంగా ఉన్నా రికార్డు స్థాయిలో రైతులు పంటలు పండించారు.దేశంలో ఎక్క డా లేని విధంగా తెలంగాణ లో 281 లక్షల మెట్రిక్ టన్నులు పండించిన ఘన త రైతులది రైతు ప్రభు త్వానిదన్నారు. తెలంగా ణలో సమర్థవంతంగా ధా న్యం కొనుగోలు ప్రక్రి య. ఎక్కడైనా లోపాలు జరిగితే నా దృష్టికి తీసుకురండని మంత్రి చెప్పారు.రైతు మహోత్సవం కార్యక్రమంలో అతిథులు మాట్లాడిన అనంతరం రైతు మహోత్సవంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రులు సందర్శించి రైతులతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్, మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వీసీల సదస్సు ఏర్పాటు చేయాలన్న తమిళనాడు గవర్నర్.. మండిపడిన కాంగ్రెస్, సీపీఎం



చెన్నై:తమిళనాడులో గవర్నర్ ఆర్ఎన్ రవి- సీఎం స్టాలిన్ మధ్య వివాదం కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో తాజాగా, గవర్నర్ రవి మరో పంచాయతీకి తెర లేపాడు.ఏప్రిల్ 25, 26 తేదీల్లో ఊటీలో విశ్వవిద్యాలయ వైస్-ఛాన్సలర్లు, రిజిస్ట్రార్ల కోసం రెండు రోజుల సదస్సును ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీనిపై తమిళనాడుకు చెందిన కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) తీవ్రంగా విమర్శించాయి. గవర్నర్ చర్యలు రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం ఆమోదించిన బిల్లులకు అనుమతి ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ కె. సెల్వ పెరుంతగై ఆరోపించారు. ఇక, సుప్రీంకోర్టు తీర్పు తర్వాత గవర్నర్ ఆర్ఎన్ రవి రాజీనామా చేసి ఉండాలి అన్నారు. ఆ తీర్పును గౌరవించకుండా వైస్-ఛాన్సలర్ల సమావేశాన్ని ఏర్పాటు చేయడం రాజ్యాంగాన్ని ఆగౌరవపర్చడమే అన్నారు.కాగా, తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి "ఆర్ఎస్ఎస్ ఏజెంట్"గా వ్యవహరిస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి పి. షణ్ముగం ఆరోపించారు. వైస్-ఛాన్సలర్లు ఈ సమావేశానికి హాజరు కావొద్దని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును గవర్నర్ జీర్ణించుకోలేక ఈ సమావేశం ద్వారా మరోసారి రాష్ట్రంలో వివాదాన్ని రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్నారు పేర్కొన్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా గవర్నర్‌ను తొలగిస్తూ తమిళనాడు అసెంబ్లీ బిల్లులు ఆమోదించింది.. సుప్రీంకోర్టు కూడా ఆ బిల్లులను ఆమోదించిందని సీపీఐ(ఎం) కార్యదర్శి షణ్ముగం గుర్తు చేశారు.

## తమిళనాట మారుతున్న సమీకరణాలు...

చెన్నై,ఏప్రిల్21: తమిళనాట కాలుమోపేందుకు ఇప్పటికే అన్నా డిఎంకెతో జట్టుకట్టిన బిజెపి మరిన్ని అవకాశాల కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఈ క్రమంలో అక్కడ ఇటీవలేపార్టీ పెట్టిన నటుడు విజయ్‌ను కూడా బుట్టలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార-ప్రతిపక్షాలు అధికారం కోసం వ్యూహాలు- ప్రతివ్యూహాలు రచిస్తున్నాయి. ఇక నటుడు విజయ్ కొత్త పార్టీ స్థాపించారు. టీవీకే (తమిళగ వెట్రి కళంగం) పార్టీ కూడా ఈసారి ఎన్నికల కదనరంగంలోకి దిగుతోంది. టీ-వీకే అధినేత విజయ్‌పై ఇటీవల అనేక కథనాలు వెలువడుతున్నాయి. సొంతంగా కాకుండా.. మరో పార్టీతో జత కట్టి ఎన్నికల్లోకి దిగుతారని ప్రచారం సాగుతోంది.ఆ దిశగా చర్చలు కూడా సాగుతున్నట్లు ప్రస్తుతం వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. టీ-వీకే.. ఎన్డీఏ కూటమిలో చేరబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఎన్నికల పొత్తులపై డిసెంబర్‌లో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే త్వరలోనే విజయ్ రాష్ట్ర వ్యాప్తంగా యాత్ర చేపట్టబోతున్నట్లు సమాచారం. ఆ యాత్ర ముగిసిన తర్వాత.. ఏ పార్టీతో ముందుకు వెళ్తారన్నది తెలిసేది అప్పుడేనని ఆ పార్టీ నేతలు అంటున్నారు. ఒకవేళ ఎన్డీఏ కూటమిలో విజయ్ చేరతే.. దానికి విజయ్‌నే నాయకత్వం వహిస్తారని ఆ పార్టీ కార్యదర్శి ఆదవ్ అర్జున్ పేర్కొన్నారు. ఇప్పటికే



బీజేపీ-ఏఐడీఎంకే పొత్తు పెట్టుకున్నాయి. ఒకవేళ విజయ్ కూడా కూటమిలో చేరితే.. ఆయనకు కీలక భూమిక పోషించే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఆయనను ముందు పెట్టి.. అధికారంలోకి రావాలని బీజేపీ భావిస్తున్నట్లు-సమాచారం.మరీ.. ఏపీ కూటమి ఫార్ములా.. తమిళనాడులో కూడా వర్క్ అవుట్ అవుతుందో.. లేదో మరిన్ని రోజులు ఆగాల్సిందే. తమిళనాట అడుగు పెట్టాలంటే ఎపి తరహాలో పట్టున్న పార్టీలను కలుపుకుని పోవాలని బిజెపి యోచిస్తోంది. విజయ్ పార్టీతో జతకడితే డిఎంకెకు కూడా చెక్ పెట్టవచ్చని అనుకుంటున్నారు.

## అమెరికా ఉపాధ్యక్షుడి రాకపై వ్యతిరేకత



ఏలూరు,ఏప్రిల్21: అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటన వేళ.. ఆయన పర్యటనకు వ్యతిరేకంగా రైతులు ఆందోళనలు నిర్వహించారు.. ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కోసం వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ వాన్స్ గో బ్యాక్.. భారతదేశం అమ్మకానికి లేదు అనే నినాదంతో అఖిల భారత కిసాన్ సభ ఇచ్చిన దేశవ్యాప్త పిలుపు మేరకు.. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లిలో పాల కేంద్రం వద్ద రైతులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అమెరికా పాలు వద్దు.. అమెరికాతో వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయ రంగాన్ని నాశనం చేయవద్దు అంటూ నినాదాలు చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశాలకు తలొగ్గి, వ్యవసాయ ఉత్పత్తులతో సహా అమెరికా ఉత్పత్తులకు సంబంధించిన సుంకాలు, సుంక యేతర అడ్డంకులను తగ్గించే ప్రణాళికలతో ముందుకు సాగుతున్నార న్నారని రైతులు మండి పడ్డారు.. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పాడి రైతులకు మరణ శాసనం కానున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. సుంకాలు మరియు మార్కెట్ పరిమితులు తొలగిస్తే భారతదేశానికి అమెరికా పాడి ఉత్పత్తులు మన దేశానికి దిగుమతి అయ్యి పాడి రైతులు తీవ్రంగా నష్టపోతారని చెప్పారు. అమెరికా నుండి చౌ-కై-న పత్తి, సోయాబీన్, మొక్కజొన్న, ఆపిల్ మొదలైన వాటిని భారతదేశంలోకి డంప్ చేయడానికి, మన మార్కెట్‌ను ముంచెత్తడానికి జరుగు తున్న వాణిజ్య చర్చలు మన వ్యవసాయరంగాన్ని దెబ్బతీయడమేనని విమర్శిం చారు. ఇది రైతులు కష్టపడి పండించిన పంటల ధరల పతనానికి దారి తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చైనా, కెనడా,మెక్సికో వంటి దేశాలు ట్రంప్ సుంకాలను దృఢంగా తిప్పికొట్టి తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవ డానికి ఏకతాటిపైకి వచ్చినప్పటికీ,మన కేంద్ర ప్రభుత్వం లొంగిపోయి అమెరికాకు ఊడిగం చేస్తోందన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ మన దేశ పర్యటన బహుళజాతి కంపెనీలకు భారీ లాభాలు కట్టబెట్టి, మన దేశ రైతాంగ ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందన్నారు. మన దేశ రైతాంగానికి తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో భారత్ ద్వైపాక్షిక స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకించాలని కోరారు రైతులు..

## తెలంగాణ గొంతుక కాదు.. గొంతు కోసిన పార్టీ బీఆర్ఎస్!



హైదరాబాద్,తెలంగాణ గొంతుక కాదు.. గొంతు కోసిన పార్టీ బీఆర్ఎస్ అని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ అర్జెంట్‌గా సీఎం ఎందుకు అవ్వాలో కేటీఆర్ చెప్పాలన్నారు.బీఆర్ఎస్ వద్దనే కదా ప్రజలు ఇంటికి పంపిందని, ప్రభుత్వం మీద విష ప్రచారం ఎందుకు? అని ప్రశ్నించారు. తుపాకీ రాముడు, అగ్గిపెట్టె హరీష్, లిక్కర్ కవిత తప్పితే.. పార్టీ పెట్టినప్పుడు ఉన్నోళ్లు ఇప్పుడు ఎవరు ఉన్నారని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకే రాని కేసీఆర్‌ను మరలా సీఎం చేయాలా?, పదేళ్లు అధికారంలో ఉండి సన్నబియ్యం ఎందుకు ఇవ్వలేదు అని ఎంపీ చామల ప్రశ్నించారు. 'రజతోత్సవం ఏ పార్టీదో కేటీఆర్ చెప్పాలి. టీఆర్ఎస్ పార్టీనే లేదు, బీఆర్ఎస్ ఏర్పడి 25 ఏళ్లు కాలేదు. కేసీఆర్ అర్జెంట్‌గా సీఎం ఎందుకు అవ్వాలో కేటీఆర్ చెప్పాలి. అర్జెంట్‌గా వచ్చి ఏం చేస్తాడు.. పదేళ్లు 7 వేల కోట్లు అప్పులు చేశారు. మీరు వద్దనే కదా ప్రజలు ఇంటికి పంపింది, ప్రభుత్వం మీద విష ప్రచారం ఎందుకు?. తెలంగాణ గొంతుక కాదు.. గొంతు కోసిన పార్టీ బీఆర్ఎస్. తుపాకీ రాముడు, అగ్గిపెట్టె హరీష్, లిక్కర్ కవిత తప్పితే..పార్టీ పెట్టినప్పుడు ఉన్నోళ్లు ఇప్పుడు ఎవరు ఉన్నారు. తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి.. కోట్లు ఖర్చు చేస్తున్నారు బీఆర్ఎస్ వాళ్లు, బీఆర్ఎస్ వాళ్ల డబ్బులు ఇంటింటికి రావాలి, ప్రజలు వసూలు చేయండి' అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.'దళితున్ని సీఎం చేస్తా అని మోసం చేసినందుకు కేసీఆర్ సీఎం అవ్వలా?, మూడు ఎకరాలు ఇస్తా అని మోసం చేసినందుకు సీఎంను చేయాలా?, కాళేశ్వరం పేరుతో దోచుకున్నదుకా?, ప్రతిపక్ష నాయకుడిగా అసెంబ్లీకే రాని కేసీఆర్‌ను మరలా సీఎం చేయాలా?. కేసీఆర్ మంచి అడ్మినిస్ట్రేటర్ అయితే తెలంగాణ అప్పుల పాలు ఎట్లా అయ్యేది. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బదనం చేయడం తప్పితే ఏముంది? మీరు చేసేది. కాళేశ్వరం పేరుతో దక్షిణ తెలంగాణని ఎందుకు పక్కన పెట్టారు. కేసీఆర్ బాపు కాదు.రజతోత్సవంలో ప్రజలకు ఆయన క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ దోచుకున్నది అందరికీ తెలుసు. కేసీఆర్..రజతోత్సవంలో బీసీని అధ్యక్షుని చేస్తారు అని సమాచారం ఉంది. మేము ఆహ్వానిస్తున్నాం.

## సంపాదకీయం

మంగళవారం 22-04-2025

# ప్రపంచ శక్తిగా ఎదిగేందుకు...

ప్రపంచం వేగంగా రూపాంతరం చెందుతోంది. ట్రంప్ ఎడాపెడా సుంకాలు విధించడంతో పరిస్థితులు మారుతున్నాయి. పలు దేశాలు తమ దారి తాము చూసుకుంటున్నాయి. నేడు అంతర్జాతీయ వాణిజ్యం అమెరికా చుట్టూ తిరిగే పరిస్థితి లేదు. ఇలాంటి బహుళ ధ్రువ ప్రపంచంలో కొత్త అవకాశాలను ఇండియా అందిపుచ్చుకోవాలి. ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ ముందుకు సాగాలి. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరవాత అమెరికా ప్రపంచానికి ఏకధ్రువంగా, ఏకైక అగ్రరాజ్యంగా చాలాకాలంపాటు నిలిచింది. ఇప్పుడు ప్రపంచంలో ఏదో ఒక దేశమే పూర్తి ఆధిపత్యం చెలాయించే పరిస్థితి లేదు. రష్యా, ఐరోపా సమాఖ్య(ఈయూ), చైనా, ఇండియా కూడా ఆర్థికంగా, సైనికపరంగా, రాజకీయంగా ప్రభావాన్ని చూపుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచి ఆ దేశం స్వయంగా ప్రపంచ నాయకత్వాన్ని వదులుకుంటోంది. అందుకే నేడు ఏ దేశానికి ఆ దేశం సైనికంగా స్వశక్తిని సాధించాలని ఆరాటపడుతోంది. ఇదివరకటిలా అమెరికా లేదా సోవియట్ యూనియన్ కనుసన్నల్లో కాకుండా అన్నీ సొంత విదేశాంగ విధానాలను అనుసరిస్తున్నాయి. ముఖ్యమైన దేశాలు బ్రిక్స్, ఆర్‌సీఈపీ, ఎస్‌సీఓ వంటి ప్రాంతీయ ఆర్థిక, వ్యాపార కూటములుగా ఏర్పడుతున్నాయి. పరస్పరం భాగస్వాములుగా మారుతున్నాయి.

బహుళ ధ్రువాల్లో ఒకటిగా...

ప్రస్తుతం ప్రపంచంలో రూపుదిద్దుకుంటున్న బహుళ ధ్రువాలలో భారత్ ఒకటని చెప్పలేం. కానీ, మున్ముందు అలా అవతరించే సత్తా మాత్రం మన దేశానికి తప్పకుండా ఉంది. చైనా ఆర్థిక, సైనిక పాటవాలు నేడు ప్రపంచ బలాబలాల సమతూకాన్ని మార్చే స్థాయికి ఎదిగాయి. భారత్ పొరుగున హిమాలయాల్లో, దక్షిణ చైనా సముద్రంలో చైనా కార్యకలాపాలు ఆందోళన కలిగిస్తున్న సంగతి తెలిసిందే. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత హోదా కోసం ఇండియా చేస్తున్న ప్రయత్నాల్ని చైనా తప్ప మిగతా సభ్యదేశాలన్నీ సమర్థిస్తున్నాయి. అనుకున్నది సాధించడానికి ఓర్పు, నేర్పు కనబరచాలి. మరో పది, పదిహేనేళ్లలో అమెరికా, చైనాల తరవాత మూడో అగ్ర ఆర్థిక శక్తిగా భారత్ నిలవబోతున్నదని అంతర్జాతీయ సంస్థలు అంచనా వేస్తున్నాయి. కాబట్టి అంతర్జాతీయ వాణిజ్యం, పెట్టుబడులకు భారత్ గమ్యస్థానంగా నిలవనుంది. ఇండియా నేడు అమెరికా, రష్యా, చైనా, ఈయూలతో ఒడుపుగా సమతౌల్య సంబంధాలు కొనసాగిస్తోంది. అంతర్జాతీయ వ్యవహారాల్లో స్వయంగా నిర్ణయాలు తీసుకుంటోంది. ఆ స్వేచ్ఛ, అధికారం, హక్కు తనకున్నాయని పదేపదే నిరూపించుకుంటోంది. ఇండియా తన ప్రధాన పాటవాన్ని సైతం పెంచుకుంటోంది. ఇతర దేశాలకు ఆయుధాలూ ఎగుమతి చేస్తోంది. సాగర రవాణాకు భద్రత కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఐరాస శాంతిసేనకు పెద్ద సంఖ్యలో సైనికులను పంపుతూ ప్రపంచ శాంతిభద్రతల పరిరక్షణలో భాగస్వామిగా మారుతోంది. బ్రిక్స్, షాంఘై సహకార సంస్థతో పాటు జీ20, క్వాడ్‌లలో సభ్యురాలిగా అంతర్జాతీయ వేదికపై క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది. సౌర, పవన తదితర పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంలో అగ్రగామిగా ఉంది. డిజిటల్ సాంకేతికతలో కొత్త శిఖరాలను అందుకుంటోంది. త్రివిధ బలగాలు 21వ శతాబ్ది పోరాటాలకు కావాల్సిన సాంకేతిక సామర్థ్యాలను సంతరించుకోవడంపై దృష్టి కేంద్రీకరిస్తున్నాయి. ఏఐ, మెషీన్ లెర్నింగ్, హైపర్‌సానిక్ క్షిపణులు, సైబర్ పోరు, రోబోటిక్స్ వంటి రంగాల్లో అగ్రశ్రేణికి చేరే కృషిని ముమ్మరం చేస్తున్నాయి. సొంత గడ్డపై ఫైటర్ విమానాలు, శతఘ్నులు, యుద్ధ నౌకల నిర్మాణానికి భారత్ కట్టుబడింది. డ్రోన్లు, క్షిపణులు, అంతరిక్ష నిఘా వ్యవస్థలను శరవేగంగా సమకూర్చుకొంటోంది. మొత్తంగా బహుళ ధ్రువ ప్రపంచంలో ఒక ధ్రువంగా నిలిచే సత్తా తనకుందని నిరూపించుకుంటోంది. ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌లు అంతర్జాతీయ వేదికపై దేశ స్వతంత్ర దృక్పథాన్ని నొక్కిచెబుతూ, భారతీయ పంథా పాటిస్తున్నారు.

పారిశ్రామిక రాజ్యంగా...

ప్రపంచంలో అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా నిలవడానికి భారత్ చేయాల్సిన ప్రయాణం మరెంతో ఉంది. పారిశ్రామిక ఉత్పత్తిలో, ఎగుమతుల్లో దూసుకుపోవడానికి చేపట్టిన 'మేక్ ఇన్ ఇండియా' ఆశించిన స్థాయిలో విజయవంతం కాలేదనే చెప్పాలి. ట్రంప్ టారిఫ్‌ల నేపథ్యంలో అమెరికా, బ్రిటన్, ఈయూలతో ద్వైపాక్షిక ఒప్పందాలు కుదుర్చుకోవడం ద్వారా వాణిజ్య విస్తరణకు భారత్ కృషి చేస్తోంది. ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల్లో పారిశ్రామిక, వ్యాపార పరంగా ముందంజ వేయడానికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవాలి. బాలీవుడ్, యోగా, భారతీయ వంటకాలు, సాహిత్యం వంటివి మనకు అంతర్జాతీయంగా అభిమానులను సంపాదిస్తున్నాయి. 'సాఫ్ట్ పవర్'గా పేర్గాంచే ఈ అంశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. భారత జనాభాలో యువశక్తిదే పెద్ద వాటా. కార్మిక సంస్కరణలను తీసుకువచ్చి యువశక్తికి సరైన నైపుణ్యాలు నేర్పాలి. భూ సంస్కరణల ద్వారా పరిశ్రమల స్థాపనకు భూలభ్యత పెంచాలి. పారిశ్రామిక అగ్రశక్తిగా అవతరించాలి. పన్నుల విధానాలను, పెట్టుబడి మార్గదర్శకాలను సంస్కరించాలి. మౌలిక వసతులను శరవేగంగా విస్తరించి, కృత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాయంతో హైటెక్ పారిశ్రామిక కేంద్రంగా అవతరించడానికి భారత్ ముమ్మరంగా కృషి చేయాలి.

ప్రగతి బాటలో సమైక్యంగా...

ఇండియా అంతర్జాతీయ ఆర్థిక, సైనిక, రాజకీయ శక్తిగా అవతరించాలంటే కొన్ని సవాళ్లను అధిగమించాల్సి ఉంది. సరైన విధానాలతో విదేశీ పెట్టుబడులను, అధునాతన సాంకేతికతలను ఆకర్షించాలి. అధికార యంత్రాంగంలో అలసత్వాన్ని, అలస్యాన్ని నివారించాలి. అవినీతికి తావు ఇవ్వరాదు. వ్యాపార వివాదాలను న్యాయవ్యవస్థ వేగంగా పరిష్కరించాలి. చైనాతో వివాదం, పాకిస్థాన్‌తో చికాకులు, బంగ్లాదేశ్ చైనాకు దగ్గరవడం- అవాంఛనీయ పరిణామాలు. అమెరికా, చైనాల మాదిరిగా తన సైనిక ప్రాబల్యాన్ని ఇతర ప్రాంతాలకూ విస్తరించే సత్తాను ఇండియా సంతరించుకోవాలి. అన్ని రంగాల్లో పరిశోధనలపై మరింతగా నిధులు వెచ్చించాలి. దేశీయంగా ఆదాయ అంతరాల ను రూపుమాపాలి. మతపరమైన ఉద్రిక్తతలకు తావు లేకుండా దేశాన్ని సమైక్యంగా అభివృద్ధి పథంలో పరిగెత్తించాలి. బలమైన నాయకత్వం, పూర్వాపరాల ప్రణాళిక, ఆర్థిక పటిమ, పోరాట సన్నద్ధతలకు తోడు ప్రజాసంక్షేమానికి ప్రాధాన్యమిచ్చే పటిష్ఠ పంథాతోనే భారత్ అంతర్జాతీయ శక్తిగా ఎదగగలుగుతుంది.

# బెంగాల్లో మమతాబెనర్జీ రాజకీయ కుయుక్తులు !



కోల్ కతా :పశ్చిమ బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణిస్తున్నా..అల్లర్లు పదేపదే చోటుచేసుకుంటున్నా..సిఎం మమతా బెనర్జీ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటోంది. తరచుగా అల్లర్లు జరుగుతున్నా వాటిని కఠినంగా అణచివేయడం లేదు. ఎప్పుడూ కేంద్రంపై తాచుపాములా బుసలు కొట్టడమే తప్ప అక్కడ శాంతిభద్రతలను కాపాడడంలో మాత్రం ఘోరంగా విఫలం అవుతున్నారు. ఒకటికాదు..రెండు కాదు వరుస ఘటనలు అక్కడి ప్రశాంతతను దెబ్బతీస్తోంది. ఇదంతా కేవంల రాజకీయ ప్రాపకం కోసం చేస్తున్న ఎత్తుగడగా విమర్శలు ఉన్నాయి. వచ్చే యేడాది ఎన్నికల్లో మళ్లీ గెలవడమే లక్ష్యంగా మమతా బెనర్జీ కుయుక్తులు పన్నుతున్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్, స్వామి వివేకానంద లాంటి వారు జన్మించిన నేల ఇప్పుడు రక్తసిక్తంగా మారుతోంది. కేవలం రాజకీయాలు చేయడం అలవాటు చేసుకున్న మమతకు స్వరాష్ట్రాన్ని అభివృద్ధి చేయడంలో మాత్రం శ్రద్ధ లేకుండా పోయింది. అనేక సమస్యలు బెంగాల్‌ను ఆవరించాయి. ప్రధానంగా శాంతిభద్రతలు అదుపు తప్పాయి. అత్యాచార ఘటనలు పెరిగాయి. బంగ్లా నుంచి చొరబాట్లు పెరిగాయి. అక్రమ వసలదారులు అక్కడ తిష్టవేసి, ఆధార్ సహా అన్నీ పొందుతున్నారు. వారిని తన్ని తరిమేమకుండా వారికి సౌకర్యాలు కల్పించి, ఓటుబ్యాంక్‌గా మార్చుకున్న తీరు క్షమించరానిది. బంగ్లాదేశ్ నుంచి వేలాది మంది ఏటా వస్తూనే ఉన్నారు. దీంతో స్థానికంగా అల్లర్లకు వారు కూడా కారణం అవుతున్నారు. మైనార్టీలను బుజ్జగించే పనిలో అక్రమ వలసదారులను చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. అందుకే ఒకదాని వెంట ఒకటిగా చోటుచేసుకుంటున్న ఘటనలు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతలకు సవాలుగా పరిణమించాయి. సమస్యలను అర్థం చేసుకోకుండా కేంద్రాన్ని దుమ్మెత్తిపోయడం, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను తిట్టిపోయడంలో మమతా బెనర్జీ ఆరితేరారు. గతేడాది పార్ల మెంటు ఎన్నికలకు ముందు జరిగిన సందేశ్ ఖలీ మానభంగాల కేసు విషయంలో నిజాయితీగా వ్యవహరించలేక పోయారు. అలాగే గత ఏడాది చివర్లో కోల్‌కతాలో జరిగిన ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులోనూ కఠినంగా వ్యవహరించలేకపోయారు. ఇవి ఎంతటి పెను వివాదాలకు కారణమయ్యాయో తెలిసిందే. ఈ మధ్య 26 వేల మంది స్కూలు టీచర్ల నియామకాలను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడంతో మరో వివాదం దీదీ ప్రభుత్వాన్ని అతలాకుతలం చేసింది. వీటికితోడు తాజాగా వక్ఫ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లు మొదలయ్యాయి. వీటిని అణచివేయకుండా కేంద్రాన్ని తిట్టిపోస్తూ... వక్ఫ చట్టం బెంగాల్లో అమలు కాదని ప్రకటన చేశారు. మెడికల్ విద్యార్థి హత్యాచార ఘటనలో దేశవ్యాప్తంగా ఆందోళనలను చెలరేగాయి. కోల్‌కతాలో వైద్యుల నిరసనలు నెలలతరబడి సాగాయి. అయినా సిఎంగా మమతా బెనర్జీ సమర్థంగా వ్యవహరించలేకపోయారు. గత పదేళ్ల కాలంలో మొత్తం వ్యవహారాలను పరిశీలిస్తే కేవలం అధికార యావతప్ప మమతలో మరోటి కానరాదు. తన అధికారం నిలబెట్టుకునే÷-ందుకు ఆమె ఆందోళనలు ప్రోత్సహించడంతో పాటు..వాటిని ఉపేక్షిస్తారు. ఈ క్రమంలో తాజాగా వక్ఫ సవరణ చట్టం అమలులోకి రాగా, దేశంలో ఎక్కడా లేనంత తీవ్ర స్థాయిలో బెంగాల్‌లో అల్లర్లు మొదలయ్యాయి. నిజానికి యూపిలాంటి రాష్ట్రాల్లో కూడా అల్లర్లు జరగలేదు. ముస్లిం జనాభా ఎక్కువగా గల ముర్షీదాబాద్, మాల్దా, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాలు నిరసనలతో అట్టుడికాయి. ఈ అల్లర్ల వల్ల ముగ్గురు బలికాగా, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు భారీస్థాయిలో ధ్వంసమయ్యాయి. నిరసనకారులు ప్రధాన రహదారుల్ని, రైల్వే ట్రాకుల్నీ దిగ్బంధం చేస్తూ ప్రజా జీవనానికి విఘాతం కలిగించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమత హామీ ఇచ్చినా అల్లర్లు తగ్గుముఖం పట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. బెంగాల్లో మమతా బెనర్జీ ముందునుంచీ బుజ్జగింపు రాజకీయాలు చేస్తూ వచ్చారు. దీంతో అక్రమంగా వలసవచ్చిన వారు పాతుకు పోయారు. అల్లర్లలో వారే ప్రధాన పాత్ర పోషిస్తు న్నారని బిజెపి ఎప్పటినుంచో ఆరోపిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రంలో విపక్ష భారతీయ జనతాపార్టీ, అధికార తృణమూల్ కాంగ్రెస్ రాజకీయ స్వప్రయోజనాలపై పోరాటం చేస్తూనే ఉంది. మమత తీరును ఎండగడుతూ నే ఉంది. రోహింగ్యాలతో పాలు, అక్రమంగా సరిహద్దులు దాటి వస్తున్న వారిని అడ్డుకోవాలని బిజెపి డిమాండ్ చేస్తూనే ఉంది. జరిగిన సంఘటనలకు బాధ్యత మీదంటే మీదే బాధ్యతంటూ ఇరు పార్టీలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. బెంగాల్‌లో ఎప్పుడు అల్లర్లు చెలరేగినా వాటిని కఠినంగా అణచివేయడంలో మమత బెనర్జీ ప్రభుత్వ విఫలం అవుతూనే ఉంది. ఇదంతా బిజెపి ప్లాన్ అంటూ తోసిపుచ్చడం, విమర్శలతో ఎదురుదాడి చేయడం అలవాటు చేసుకున్నారు. ఇటీ-వల 26 వేల మంది టీచర్ల నియామకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రభుత్వ ప్రతిష్ఠ మంటగలవడంతో దానినుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అల్లర్లను ప్రేరేపించారనని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకు నేందుకు ముఖ్యమంత్రి.. వక్ఫ సవరణ చట్టాన్ని తీసుకువచ్చిన కేంద్రమే అల్లర్లకు బాధ్యత వహించాల నే రీతిలో మాట్లాడుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన చట్టం గురించి కేంద్రాన్నే అడగాలని, రాజకీయాలకోసం అల్లర్లకు దిగవద్దని ఆమె ఇచ్చిన పిలుపునకు నిరసనకారులు ఏమాత్రం స్పందించడం లేదు సరికదా మరింత పేట్రేగిపోయారు. అల్లర్లకు కేంద్ర బిందువైన ముర్షీదాబాద్ జిల్లాలో ముస్లిం జనాభాదే ఆధిపత్యం. ఈ జిల్లాలోని మూడు పార్లమెంటు సీట్లనూ తృణమూల్ గెలుచుకుంది. 22 అసెంబ్లీ స్థానాల్లో 20 సీట్లకు తృణమూల్ సభ్యులే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లోనూ ఆ పార్టీదే పైచేయి. అలాంట ప్పుడు, అల్లర్లు ఎలా చెలరేగాయన్న ప్రశ్నకు అధికార పార్టీనుంచి జవాబు లేకపోవడం గమనార్హం.గతంలో పౌరసత్వ సవరణ చట్టాన్ని తీసుకొచ్చినప్పుడూ ముర్షీదాబాద్ భగ్గుమంది. ఇంతటి సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతంలో ముందుజాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదో ప్రభుత్వమే జవాబు చెప్పాలి. వక్ఫ చట్టంలో లొసుగులున్నాయని ఎవరైనా భావిస్తే, వాటిని న్యాయస్థానాలలో సవాల్ చేసే హక్కు ఉంది. అంతే తప్ప, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని అల్లర్లకు దిగడం సమంజసం కాదు. అయితే ఇక్కడ మమతా బెనర్జీ అల్లర్లను అదుపు చేయకుండా ప్రేక్షక పాత్ర వహించడంపై సర్వత్రా అనుమానాలు ఉన్నాయి. బాధ్యతా యుతమైన సిఎం పదవిలో ఉన్న దీదీ పార్లమెంటు ఆమోదించిన వక్ఫ చట్టాన్ని అమలు చేయబోమని ఎలా చెబుతారనేది ప్రజలకు వివరణ ఇవ్వాలి. టిఎంసి ప్రభుత్వం అల్లర్లను నిర్దాక్షిణ్యంగా అణచివేసి, తన చిత్తశుద్ధిని నిరూపించుకుని ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. మరో ఏడాదిలో శాసనసభ ఎన్నికలకు సమాయత్తమవుతున్న బెంగాల్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు కేవలం రాజకీయం కోసమే అన్నది వేరుగా చెప్పాల్సిన పనిలేదు. ఓటు బ్యాక్ రాజకీయాల కోసం చేసే చర్యలను అడ్డుకోవాల్సిందే.

# తమిళంలో వైద్య విద్యాకోర్సులు

చెన్నై,త్వరలోనే తమిళ మాధ్యమంలో వైద్యవిద్యా కోర్సులుండే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆరోగ్య శాఖామంత్రి ఎం.సుబ్రమణ్యం పేర్కొన్నారు. తమిళంలో వైద్యకోర్సులు బిజెపి లక్ష్యం అని ప్రధాని మోడీ కూడా ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలో మంత్రి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. సైదాపేట సదయప్పన్‌వీధిలో కొత్తగా నిర్మించిన ఓ ప్రైవేటు ఆస్పత్రిని ప్రారంభించిన సందర్భంగా మంత్రి సుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ..తమిళ మీడియం కామెంట్స్ చేశారు. ఎగ్మోర్‌లోని ప్రభుత్వ ప్రసూతి కేంద్రంలో ఇటీవల ప్రారంభించిన సంతాన సాఫల్య కేంద్రానికి ప్రజాదరణ పెరుగుతోందని, మదురై, సేలం, కోవై ప్రాంతాల్లో కూడా వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు- ఆయన తెలిపారు. తమిళ మీడియంలో ఎంబీబీఎస్ పాఠ్యాంశాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నదే సీఎం స్టాలిన్ నేతృత్వంలోని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. మూడేళ్ళ క్రితమే వైద్యవిద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను తమిళంలో తర్జుమా చేసే పక్రియను తమిళనాడు -టె-స్ట్‌బుక్స్ సొసైటీ- పూర్తిచేసిందని తెలిపారు. ఈ పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలల్లో 7.5శాతం రిజర్వేషన్ కోటాలో చదువుకుని ఎంబీబీఎస్ ఫస్ట్ ఇయర్‌లో చేరిన విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. వైద్య విద్యార్థులు ఐదేళ్ళ పాటు- తమిళ మాధ్యమంలో చదవడంలో పలు సమస్యలున్నాయని, వాటిని సడలించడంపై ఆలోచించి నిర్ణయం తీసుకోనున్నట్లు- మంత్రి వివరించారు. ముదల్వర్ మెడికల్ షాపుల్లో మందులకు కొరత ఏర్పడినట్లు- మీడియాలో వస్తున్న కథనాలు అవాస్తవమ న్నారు. రాష్ట్రంలో మరో ఆరు వైద్యవిద్యా కళాశాలలను కొత్తగా ఏర్పాటు- చేసేందుకు అనుమతి కోరుతూ కేంద్రప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిపారు. రాష్ట్రంలోవున్న అన్ని వైద్యవిద్యా కళాశాలల్లో ప్రిన్సిపాళ్లు పనిచేస్తున్నారని, రాయపురం స్టాన్లీ వైద్య కళాశాలలో మాత్రమే ప్రిన్సిపాల్ పోస్టు భర్తీ చేయలేదన్నారు. అయినప్పటికీ మెడికోల సంక్షేమార్థం తాత్కాలిక ప్రిన్సిపాల్‌ను నియమించినట్లు తెలిపారు. గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ నిర్వహణలో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీ అయిన వైద్యులు, నర్సుల పోస్టుల భర్తీకి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖామంత్రి కేఎన్ నెహ్రూ చర్యలు చేపట్టారన్నారు.

# ఈ- వ్యర్థాల అనర్థాలు.. పర్యావరణ రక్షణకు ఆవరోధాలు..

విజయవాడ,ఈ- వేస్ట్ ఎలక్ట్రానిక్ వ్యర్థాల వల్ల తీవ్రమైన అనర్థాలు పొంచి ఉన్నాయని భవిష్యత్ పై తీవ్ర దుష్ప్రభావం చూపనున్న ఈ వ్యర్థాల సేకరణను ఉద్యమంగా చేపట్టి వ్యర్థాలను రీసైకిలింగ్ చేయడం ద్వారా విలువైన లోహాల వృదాలను అరికట్టడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దెరామ్మోహన్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బెంజ్‌సర్కిల్ సమీపంలోని నారా చంద్రబాబు కాలనీలో ఏర్పాటు చేసిన ఈ - వ్యర్థాల ప్రత్యేక నిర్వహణ (స్పెషల్ డ్రైవ్) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ శాసనసభ్యులు గద్దెరామ్మోహన్, విఎంసి కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్రలు ముఖ్య అతిథిగా హాజరై స్థానిక ప్రజల నుండి ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాలుష్య రక్షితంగా తీర్చిదిద్దాలన్న దృడ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రతి నెల ఒక థీమ్‌తో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల ఈ వ్యర్థాల సేకరణ ప్రత్యేక డ్రైవ్‌గా చేపట్టిన్నట్లు తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్, లాప్ టాప్, ప్రింటర్, ఫాక్స్, సెల్‌ఫోన్, లాండ్ ఫోన్, ఛార్జర్, మైక్రోవేవ్, ఎలక్ట్రికల్ కుక్కర్, టీవి, డివిడి, రిమోట్, స్టీరియో టేప్ రికార్డర్, ఏసిలు, వాషింగ్ మిషన్లు, ఫాన్, పాత మోటార్లు, కరెంట్ వైర్లు, వాటర్ హీటర్ వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం నానాటికి పెరుగుతుందన్నారు. దైనందిక జీవితంలో ప్రతి ఒక్కరూ ఎలక్ట్రానిక్ వస్తువులను వినియోగించనిదే ఒక్క క్షణం కూడా గడవని పరిస్థితి ఉందన్నారు. కేవలం విజయవాడ నగరంలో ప్రతి రోజు 700 టన్నుల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రజలు పారవేస్తున్నట్లు వెల్లడవుతుందన్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులలో ఉండే లెడ్, కాడ్మియం, మెర్క్యూరీ, బెరీలియం వంటి మూలకాలు అతి ప్రమాదకరమైనవని తెలిపారు. పాడైపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులను ప్రజలు బహిరంగ ప్రదేశాలలో వ్యర్థ పదార్థాలతో కలిపి పారవేయడం వల్ల రసాయన పదార్థాలు భూమి, నీరు, గాలిలో కలవడం వలన తీవ్ర కాలుష్యమౌతున్నాయన్నారు. తద్వారా ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి కాన్సర్, గుండె జబ్బు, ఊపిరితిత్తుల వంటి అనేక వ్యాధులతో పాటు తల్లి పాలు కూడా కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. చిన్న ఆలోచన సమాజంలో పెను మార్పులకు దారి తీస్తుందన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలలో ఉండే రసాయన పదార్థాల వలన కలిగే అనర్థాలపై అవగాహన కలిగి నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ వస్తువులను స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ద్వారా ప్రభుత్వం చేపట్టిన ఈ- వ్యర్థాల సేకరణకు అందించి కాలుష్యరహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ప్రజలకు పిలుపునిచ్చారు. విజయవాడ తూర్పు నియోజక వర్గ శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ పరిశ్రమలు ఎక్కువగా ఉన్న నగర ప్రాంతాలలో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం అధికంగా ఉంటుందన్నారు. నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రానిక్ వ్యర్థాలను ప్రత్యేకంగా సేకరించేందుకు కలక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ- వ్యర్థాలను రిసైకిలింగ్ చేయడం ద్వారా సేకరించిన మినరల్స్ కెమికల్స్ ద్వారా కోట్లాధి రూపాయలు ఆదాయం సమకూర్చుకోవచ్చునని తద్వారా ఆర్థికాభివృద్ధి దోహదపడుతు ందన్నారు. నగర పాలక సంస్థ కమీషనర్ సిహెచ్ ధ్యాన చంద్ర మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర ద్వారా నగరాన్ని సుందరనగరంగా తీర్చిదిదేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు ఉద్యోగుల భాగస్వామ్యంతో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి మలేరియా, డెంగ్యూ ఆంటు వ్యాధుల నివారణకు కృషి చేస్తున్నా మన్నారు. ఈ వ్యర్థాల ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నగర వ్యాప్తంగా అన్ని వార్డుల పరిధిలో ఈ వ్యర్థాలను సేకరించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజల నుండి ఈ వ్యర్థాలను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, శాసన సభ్యులు గద్దె రామ్మోహన్, మున్సిపల్ కమీషనర్ ధ్యాన చంద్ర సేకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటామని పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తామని ఈ వ్యర్థాల సేకరణలో భాగస్వామ్యులవుతామని కాలుష్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో తన వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించి అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ చంద్రశేఖర్, స్థానిక కార్పొరేటర్ చెన్నుపాటి క్రాంతిశ్రీ, నగరపాలక సంస్థ జోనల్ కమీషనర్ కె. షమ్మీ, ఇన్‌చార్జి ఛీఫ్ మెడికల్ ఆఫీసర్ గోపాల కృష్ణ నాయక్, స్థానిక నాయకులు చెన్నుపాటి

# కత్తులతోనే పొత్తు పొడుపు!




చెన్నై:అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా ఏడాది వ్యవధి ఉండగానే తమిళనాడులో ప్రత్యర్థి పార్టీల మధ్య చిట పటలు మొదలైపోయాయి. ఈసారి ఎలాగైనా నిలదొక్కుకుని పార్టీ జెండా రెపరెపలాడించాలని బీజేపీ కృతనిశ్చయంతో ఉన్నట్టు కనబడుతోంది. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శల జోరుపెంచారు. స్టాలిన్ కూడా అంతే దీటుగా బదులిస్తున్నారు. రెండేళ్ల క్రితం తమను వీడివెళ్లిన అన్నా డీఎంకేతో బీజేపీ చెలిమిని ఖరారు చేసుకుంది. అందుకోసం అమిత్ షా చెన్నై రావటాన్ని చూస్తే రాబోయే పోరులో తమది కీలకమైన పాత్రని ఆ పార్టీ చెప్పదల్చుకున్నట్టు అర్థమవుతుంది. అయితే ఈ సాన్నిహిత్యం ఏమంత సజావుగా లేదని జరుగుతున్న పరిణామాలు చెబుతున్నాయి. కేవలం ఈ చెలిమి కోసం బీజేపీ అన్నామలైని రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించి ఆ స్థానంలో నయనార్ నాగేంద్రన్‌ను నియ మించింది. అన్నామలై గత రెండేళ్లుగా డీఎంకే సర్కారుపైకి దూకుడుగా పోతున్నారు. నిరుడు జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి ఆధిపత్య కులాల వోట్లు రాబట్టడంలో, యువతను సమీకరించటంలో ఆయన విజయం సాధించారు. సీట్లయితే రాలేదుగానీ... బీజేపీ వోటు శాతం 11.24 శాతా నికి చేరుకుంది. కానీ ఆ దూకుడు పొత్తు రాజకీయాల్లో చిచ్చు పెడుతుందన్న భయం బీజేపీ అధిష్ఠా నంలో వుంది. ఎందుకంటే లోక్‌సభ ఎన్నికల సందర్భంగా అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి, మాజీ సీఎం పళనిస్వామిపై అన్నామలై తీవ్ర విమర్శలు చేశారు. అవి వ్యక్తిగత స్థాయికి వెళ్లి పోయాయి. అందుకే ఎన్నికల వరకూ పొత్తు సజావుగా వుండాలంటే అన్నామలైని తప్పించటమే మంచిదని కేంద్ర నాయకత్వం భావించింది. నాగేంద్రన్ అన్నాడీఎంకే నుంచి వచ్చినవారే. జయ సర్కారులో పళని స్వామి, ఆయనా సహచరులు కూడా. 2016లో జయ మరణం తర్వాత నాగేంద్రన్ బీజేపీ కండువా కప్పుకున్నారు. ఆ మాటెలావున్నా రెండు పార్టీలకూ ఇది ఇష్టం లేని పొత్తే. కొన్ని సీట్లయినా సాధించుకోగలిగితే ద్రవిడ కోటలో పాగా వేశామన్న అభిప్రాయం కలిగించ వచ్చని బీజేపీ ఆశిస్తోంది. అటు అన్నాడీఎంకే పరిస్థితీ ఏమంత బాగోలేదు. జయ మరణంతో అది అనాథగా మారింది. అంత ర్గత కీచులాటల మధ్య 2021 వరకూ ప్రభుత్వం మనుగడ సాగించినా తర్వాత అది మూడు ముక్క లైంది. పళనిస్వామి నేతృత్వంలోని అన్నాడీఎంకేకు అసెంబ్లీ ఎన్నికల్లో 66 స్థానాలొచ్చాయి. కానీ గత లోక్‌సభ ఎన్నికల్లో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. మొత్తం 39 స్థానాలనూ డీఎంకే కూటమి గెల్చుకుంది. అందుకే అటు బీజేపీకి, ఇటు అన్నాడీఎంకేకు ప్రస్తుత పొత్తు ప్రాణావసరమైంది.సమస్యేమంటే రెండు పార్టీల మధ్యా పొత్తు ఏర్పడినా, అది ఎన్డీయే కూటమిగా ఉంటుందని అమిత్ షా చెప్పినా ఈ చెలిమితో ఇరుపక్షాలూ ఇబ్బంది పడుతున్న వైనం కనబడుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో అన్నాడీఎంకే లేకుండానే తాము 11.24 శాతం వోట్లు రాబట్టుకోగలిగామని బీజేపీ ధీమాగా వుంది. కానీ ఆ పరిస్థితి అన్నాడీఎంకేలో లేదు. అధికారంలో పాలుపంచుకుంటామో, లేదో ఎన్నికల తర్వాతే చెబుతామని షా అంటే... ఎన్నికల్లో పోటీవరకే పొత్తులని పళనిస్వామి ప్రక టించారు. తమిళనాడు రాజకీయ ధోరణులు గమనిస్తే అక్కడ కూటమి ప్రభుత్వాలు ఎప్పుడూ లేవు. పొత్తులున్నా రాష్ట్ర మంత్రివర్గంలో ఏనాడూ జాతీయ పార్టీలకు చోటీయలేదు. ఇప్పుడు కూడా అదే కొనసాగుతుందనుకుంటే తప్ప తమిళ వోటర్లు కనికరించరని పళనిస్వామి, అమిత్ షాలు అనుకుని వుండొచ్చు. అయితే డీఎంకేపై విరుచుకుపడటానికి తగిన ఆయుధాలు లేకపోవటం ఎన్డీయే కూటమికున్న ప్రధాన సమస్య. కాశీకి ప్రత్యేక రైలు నడపటం, కొత్త పార్లమెంట్ భవనంలో సెంగోల్, వీణ పెట్టడం ద్రవిడ రాజకీయ ప్రాబల్యంగల తమిళనాడును అంతగా ఆకర్షించినట్టు లేదు. స్టాలిన్ అమ్ములపొదిలో చాలా అస్త్రాలున్నాయి. ముఖ్యంగా ఆయన తమిళుల ఆత్మగౌరవంఅంశాన్ని ముందుకు తెచ్చారు. తమిళులు అనాగరికులని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వ్యాఖ్యా నించటం, అనంతరం క్షమాపణ చెప్పటం ప్రస్తావిస్తున్నారు. బలవంతంగా హిందీ రుద్దాలని చూస్తు న్నారని ఆరోపిస్తున్నారు. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం నవీన్ పట్నాయక్‌కు సన్నిహి తుడైన తమిళ ఐఏఎస్ అధికారి వీకే పాండ్యన్‌పై బీజేపీ రేపిన దుమారాన్ని గుర్తుచేస్తున్నారు. ఒడిశా ప్రజలపై తమిళులు పెత్తనం ఎలా చేస్తారని ప్రశ్నించటాన్ని ఎత్తిచూపుతున్నారు. గత పదేళ్లలో తమిళ నాడుకు కేంద్ర నిధులు మూడు రెట్లు పెరిగినా కొందరికి ఏడవటం అలవాటైపోయిందన్న ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలనూ ఆయన తనకు అనుకూలంగా మలుచుకున్నారు. తమ వంతు వాటా అడగటం తమ హక్కని, అందుకు ఏడవటం లేదా బానిసత్వం చేయటం చేతకాదని స్టాలిన్ జవాబి చ్చారు. 234 స్థానాలుగల అసెంబ్లీలో గత ఎన్నికల్లో డీఎంకే సొంతంగా 133, మిత్రులతో కలిసి 159 గెల్చుకుంది. 46 శాతం వోట్లు రాబట్టింది.ఇప్పటికైతే తమిళనాట సామాజిక న్యాయం, రాష్ట్రాల హక్కులు, ఆత్మగౌరవం ప్రధానాంశాలు. గవర్నర్ ఆర్‌ఎన్ రవి అసెంబ్లీ ఆమోదించిన పది బిల్లుల్ని దీర్ఘకాలం పెండింగ్‌లో ఉంచటం, సుప్రీంకోర్టు ఆయన్ను మందలించటంతోపాటు వాటిని ఆమోదించినట్టుగా భావించాలని చెప్పటం స్టాలిన్‌కు మరింత శక్తినిచ్చింది. అవినీతి పెరిగిందని, వేలకోట్ల ప్రజాధనాన్ని డీఎంకే నేతలు దోచు కుంటున్నారని, శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని బీజేపీ చేస్తున్న ఆరోపణలు ప్రజల్ని ఎంతవరకూ కదలించగలవో చూడాలి. అంతకన్నా ముందు అసెంబ్లీ ఎన్నికలు జరిగే వచ్చే ఏప్రిల్‌నాటికైనా తమ పొత్తు విషయంలో ఆత్మవిశ్వాసాన్ని కనబర్చటం అవసరమని ఎన్డీయే గుర్తించాలి.

## వరుసగా తొొమ్మిదోసారి బిజెడి అధ్యక్షుడిగా నవీన్

భువనేశ్వర్,ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ బిజెడి అధ్యక్షుడిగా వరుసగా తొొమ్మిదవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం బిజెడి పార్టీ కార్యకర్తలకు బిజెపి తప్పుడు కథనాలను బయటపెట్టాలని పిలుపునిచ్చారు. బిజెడి రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో శంఖ భవన్‌లో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి పి.కె దేబ్.. నవీన్ పట్నాయక్‌ను ఆ పార్టీ అధ్యక్షుడిగా ప్రకటించారు. ఆయన అధ్యక్షుడిగా ఎన్ని-కై-న తర్వాత పార్టీ కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో మన పార్టీకి ఎక్కువ ఓట్లు- వచ్చినప్పటికీ మనం స్వల్ప తేడాతో ఓటమిని అంగీకరించాము. ఎందుకంటే బిజెపి చేసిన తప్పుడు కథనాలను సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోయాము. ఈ తప్పుడు కథనాల్ని బయట పెట్టడంలో మనం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలి. సోషల్ మీడియాను మెరుగుపరచుకోవాలి. టెక్నాలజీ సహాయంతో ప్రజలకు నిజం చెప్పాలి. -టె-క్నాలజీ లేకుండా ప్రజలకు చేరువ కాలేము' అని ఆయన అన్నారు. ??నాకు బిజెడి కార్యకర్తలపై నమ్మకం ఉంది. వారే మన సేవా సందేశాన్ని ప్రతి గ్రామానికి చేరవేస్తారు అని పట్నాయక్ అన్నారు. తన తండ్రి బిజు పట్నాయక్ భావజాలం బిజెడికి మార్గదర్శక సూత్రంగా కొనసాగుతోందని అన్నారు.

## టిటిడిలో అవకతవకలపై అవసరమైతే ఎసిబి విచారణ

తిరుమల, టిటిడిలో జరిగిన పలు అవకతవకలపై అవసరమైతే ఎసిబి విచారణ కోరతామని టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. టిటిడి గోశాలలో ఆలిండియా గోసంరక్షణ సంస్థ ప్రధాన కార్యదర్శి, టిటిడి గో సంరక్షణ పూర్వ సభ్యులు కోటి శ్రీధర్‌తో కలిసి మీడియాతో ఆయన మాట్లాడారు. టిటిడి గోశాలపై కోర్టుల్లో పిల్స్ దాఖలు చేస్తామని కొంతమంది ఫోన్‌లు చేస్తున్నారని, వారిని ఒకటే కోరుతున్నానని, గత ఐదేళ్ల పాలనలో టిటిడిలో జరిగిన నిధుల స్వాహా, అవకతవకల అంశాలను జోడించి కోర్టుల్లో కేసులు దాఖలు చేస్తే వారికి పూర్తి సహకారం అందిస్తామని చైర్మన్ తెలిపారు. గతంలో పింక్ డైమండ్ మీద కోర్టులో కేసు వేశారని, ఆ కేసు ఏమైందని ప్రశ్నించారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక టిటిడిలో ఎలాంటి అవినీతి జరుగలేదని తాను హామీ ఇస్తున్నానని చెప్పారు. టిటిడిలో గత పది నెలల్లో ఏమి జరగకపోయినా ఏదో జరిగిపోతున్నట్లు- కొంతమంది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న గ్లోబల్ ప్రచారం, డైవర్షన్ పాలిటిక్స్ చేయడం సరికాదని సూచించారు. 2023-24 ఏడాదిలో అప్పట్లో టిటిడి గోసంరక్షణ సలహాదారు కోటి శ్రీధర్ చెప్పిన మాటలను చూస్తుంటే , టిటిడి గోశాలలో జరిగిన అవకతవకలపై తమకు తెలిసింది కొంతేనని, ఇంకా చాలా ఉందన్నారు. టిటిడి గోశాల గోవులను ఒంగోలులో అమ్ముకున్నట్లు- తెలుస్తోందన్నారు. గతంలో టిటిడి గోశాల సంచాలకులుగా పనిచేసిన డాక్టర్ హరినాథ్‌రెడ్డి టిటిడి గోశాలను సొంత ఎస్టేట్ లాగా భావించి భారీ అవకతవకలకు పాల్పడినట్లు- తెలుస్తోందన్నారు. అంతకుముందు గోవులకు అందుతున్న దాణా, తాగునీరు, పరిశుభ్రత, అవసరమైన వైద్యం వంటి వాటి గురించి గోశాల ఇంఛార్జి డైరెక్టర్ శ్రీనివాసులును అడిగి చైర్మన్ తెలుసుకున్నారు. బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, శాంతా రామ్, నరేష్ కుమార్ పాల్గన్నారు.

## బీజేపీ వ్యూహం!

న్యూఢిల్లీ,దక్షిణాది రాష్ట్రాల్లో పార్టీ బలోపేతంపై బీజేపీ దృష్టి సారించింది. ఉత్తరాదిన పాగా వేసిన బీజేపీకి దక్షిణాది కొరుకుడు పడటం లేదు. ఒక్క కర్నాటక వినా మరే దక్షిణాది రాష్ట్రంలోనూ ఆ పార్టీ ప్రజాదరణ పొందలేదు. దీంతో దక్షిణాదిలో పార్టీ పటిష్ఠతే లక్ష్యంగా కొత్త కొత్త వ్యూహాలు, ప్రణాళికలూ రచిస్తోంది. ఒక వైపు దక్షిణాది రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలతో పొత్తులో కొనసాగుతూనే సొంతంగా బలోపేతం కావడానికి ప్రయత్నాలు సాగిస్తున్నది. దక్షిణాది రాష్ట్రాలలో బీజేపీ బలోపేతానికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ చరిష్మాపై ఆధారపడటం అవసరమన్న నిర్ణయానికి వచ్చిన బీజేపీ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నది. వ్యూహరచన చేస్తున్నది. ఇందు కోసం ఆంధ్రప్రదేశ్ ను సెంట్రిక్ గా చేసుకుని తమిళనాడులో పాగా వేయాలన్నది ఆ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఏపీలో తెలుగుదేశం కూటమిలో భాగస్వామ్య పార్టీగా కొనసాగుతూనే పవన్ కల్యాణ్ తోడ్పాటుతో సొంత బలం పెంచుకోవాలని భావిస్తున్నది. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను దగ్గర చేసుకోవడానికి ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది. ఇప్పటికే ఏపీలో హిందుత్వకు బ్రాండ్ అంబాసిడర్ గా పవన్ కల్యాణ్ తనను తాను ఫోకస్ చేసుకుంటున్నారు. అదే సమయంలో బీజేపీ కూడా పవన్ కు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అంతే కాకుండా కేంద్ర కేబినెట్ విస్తరణకు కసరత్తు చేస్తున్న మోడీ, తన కేబినెట్ లో జనసేన అధినేత పవన్ కు బెర్త్ ఆఫర్ చేసినట్లు బీజేపీ సన్నిహిత వర్గాల సమాచారం. పవన్ అందుకు అంగీకరించి.. కేంద్ర కేబినెట్ లోకి వెడితే.. ఏపీలో ఆయన సోదరుడు నాగబాబుకు కీలక కేబినెట్ బెర్త్ దక్కేలా తన ఇన్ ఫ్లుయెన్స్ ను ఉపయోగించాలన్నది బీజేపీ ఎత్తుగడగా కనిపిస్తోంది. అలా కాకుండా పవన్ ఏపీ కేబినెట్ లో నంబర్ 2గా, అంటే ఉప ముఖ్యమంత్రిగా కొనసాగడానికే మొగ్గు చూపితే.. ఆయన సేవలను తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి విస్తృతంగా వినియోగించుకోవాలని యోచిస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో కంటే తమిళనాట.. సినీ గ్లామర్ ప్రభావం రాజకీయాలపై అధికంగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. అందుకే ఇప్పటికే పవన్ బీజేపీ కోరిక మేరకు తమిళనాడుకు సంబంధించినంత వరకూ వ్యూహాత్మకంగా అక్కడ అధికారంలో ఉన్న డీఎంకేకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారని చెబుతున్నారు. ఇక తెలుగుదేశం పార్టీకి కూడా బీజేపీ తాయిలాలు ఇచ్చి.. కేంద్రంలో మోడీ సర్కార్ కు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటోంది. సాధ్యమైనంత త్వరలో పలు రాష్ట్రాలకు గవర్నర్ల నియామకం చేయాలన్న ఉద్దేశంతో ఉన్న బీజేపీ.. తెలుగుదేశం పార్టీ నుంచి ఒకరిద్దరికి గవర్నర్ పదవి ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు ఇప్పటికే చంద్రబాబుకు సమాచారం ఇచ్చినట్లు చెబుతున్నారు. పార్టీ నుంచి ఎవరిని ఎంపిక చేయాలన్న విషయంలో చంద్రబాబు ఇప్పటికే కసరత్తు మొదలెట్టారని కూడా తెలుస్తోంది. మొత్తం మీద దక్షిణాదిలో బలపడటం కోసం బీజేపీ పూర్తిగా ఆంధ్రప్రదేశ్ పైనే ఆధారపడి ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది.

### వడదెబ్బకు ఉపాధికూలీ మృతి

కడప,వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి చెందిన ఘటన వైఎస్ఆర్ కడప జిల్లా సింహాద్రిపురం మండలంలోని గురజాలలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉపాధి కార్మికుడు బోరెడ్డి ఓబుల్ రెడ్డి(50) రోజులాగే అందరితోపాటు ఉపాధి పనులకు వెళ్లారు. ఎండకు తాళలేక పని చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి చనిపోయారు. తోటి కార్మికులు ఆయనను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించాగా.. వడదెబ్బతో మృతి చెందినట్లు- వైద్యులు తెలిపారు. ఓబుల్ రెడికి భార్య ఈశ్వరమ్మతో పాటు- కుమారులు ఉన్నారు.

# మహిళాశక్తే తెలంగాణను నడిపిస్తది.. : కేసీఆర్



హైదరాబాద్, రేపటి తెలంగాణ కోసం మహిళా నాయకత్వాన్ని సిద్ధం చేద్దామని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపునిచ్చారు. మహిళల్లో నాయకత్వ పటిమను పెంపొందించి.. తెలంగాణ భవిష్యత్తు తరాలు సుభిక్షంగా ఉండేలా అవసరమైన చర్యలు తీసుకునే గురుతర పాత్ర పోషించేందుకు బీఆర్ఎస్ సిద్ధం కావాలని చెప్పారు. ఇంటర్ విద్యార్థిని స్థాయి నుంచి సమాజంలోని అన్ని రంగాలు, అన్నివర్గాలకు చెందిన మహిళలతో వచ్చే నెలలో తెలంగాణ భవన్‌లో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ నెల 27న హనుమకొండ జిల్లా ఎలతుర్తిలో జరిగే పార్టీ రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలోని విద్యార్థులు, వివిధ రంగాల మహిళలను సమీకరించి వారిలో సమరశీలత, చైతన్యాన్ని పాదుకొల్పి తద్వారా తెలంగాణలో శాశ్వత మహిళాశక్తిని రూపొందించేందుకు తెలంగాణ భవన్ వేదిక కాబోతున్నదని చెప్పారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ, శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి కోసం మహిళలను సన్నద్ధం చేయాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. మహిళల మనసులో తెలంగాణ భావనను పాదుకొల్పితే ఆ భావన కుటుంబానికి, సమాజానికి వ్యాపిస్తుందని, అది తరతరాలు తెలంగాణను సుభిక్షంగా, శ్రేయస్కరంగా ఉంచుతుందని ఆకాంక్షించారు.ఎల్కతుర్తి సభలో మహిళల కోసం చేయాల్సిన ప్రత్యేక ఏర్పాట్లు, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను వెల్లడించారు. శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో వరంగల్ ఉమ్మడి జిల్లా ముఖ్యనాయకులతో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నేతృత్వంలో మహిళా ప్రతినిధులతో కేసీఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాసర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, వొడితెల సతీశ్ కుమార్, జీవన్‌రెడ్డి, చంద్రావతి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, టీఎస్పీఎస్ మాజీ సభ్యుడు సుమిత్రానంద తనోబా, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్‌పర్సన్ రజనీ సాయిచంద్, పార్టీ సీనియర్ నేత కల్వకుంట్ల వంశీధర్‌రావు, జాగృతి నేతలు నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళాభ్యుదయానికి పార్టీ పరంగా చేపట్టబోయే కార్యాచరణపై ఎమ్మెల్సీ కవిత సారథ్యంలోని మహిళా బృందానికి పార్టీ అధినేత కేసీఆర్ పలు సూచనలు చేశారు. భవిష్యత్తు కార్యాచరణపై తీసుకోవాల్సిన చర్యలను ఉద్బోధించారు. తెలంగాణ భవిష్యత్తు రాజకీయ అవసరాలకు మహిళా శక్తిని సన్నద్ధం చేయాలని చెప్పారు.

సమాజానికి మహిళే కేంద్రం

సమాజానికి మహిళే మూలకేంద్రమని కేసీఆర్ స్పష్టంచేశారు. ఇంటిని నడిపే మహిళకు సమాజాన్ని నడిపే శక్తి ఉంటుందని చెప్పారు. అటువంటి మహిళలు సమాజసేవలో, రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అంకాపూర్, ముక్రా(కే) వంటి గ్రామాలు మహిళల చేతిలో అద్భుతంగా తీర్చిదిద్దిన ఉదంతాలు కండ్లముందున్నాయని, పార్టీ నాయకత్వం అందించిన పదవులతో మహిళలు రాజకీయాల్లో రాణించి ఆదర్శంగా నిలిచిన సందర్భాలను ఉదహరించారు.

మహిళల్లో తెలంగాణ భావన పాదుకొల్పాలి

ఎవరికి ఇష్టమున్నా, లేకున్నా భవిష్యత్తు రాజకీయాల్లో మహిళా శక్తి పెరగటం అనివార్య పరిణామమని కేసీఆర్ తేల్చిచెప్పారు. 'ఒకప్పుడు మహిళల్లో అక్షరాస్యత శాతం తక్కువ ఉండేది. కానీ, పరిస్థితులు మారిపోయినయి. మహిళలు విద్యతో పాటు అన్ని రంగాల్లో వారి శక్తిని చాటుకుంటున్నరు. వారిలో స్వావలంబన పెరిగింది. స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే వాతావరణం ఏర్పడుతున్నది. ఇలాంటి తరుణంలో మరింత చేయూతనిస్తే అద్భుతాలు సృష్టిస్తరు' అని తెలిపారు. 'భవిష్యత్తు రాజకీయ అవసరాలకు మహిళా శక్తిని సన్నద్ధం చేయటమే కాదు.. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణ మహిళల చేతిలోనే సురక్షితంగా ఉంటుంది' అని స్పష్టం చేశారు.

వచ్చే నెలలో విస్తృతస్థాయి సమావేశం

ఇంటర్ స్థాయి నుంచి విద్యార్థినులు, ప్రస్తుత, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళా సాహితీవేత్తలు, క్రీడాకారులు సహా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను భాగస్వాములను చేసేందుకు వచ్చేనెల (మే)లో విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని కేసీఆర్ వెల్లడించారు. ఎమ్మెల్సీ కవిత సారథ్యంలోని మహిళా ప్రతినిధి బృందం కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఐదారు బృందాలుగా కోర్ కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కోర్ గ్రూప్ అన్ని జిల్లాల పర్యటన చేయాలని చెప్పారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి దాకా వివిధ రంగాలు, వర్గాల్లో ఉన్న మహిళల సమగ్ర డాటా సేకరించాలని తెలిపారు. బహిరంగ సభ తర్వాత మహిళాశక్తిని సమీకరించే కార్యాచరణపై దృష్టిసారిస్తామన్నారు. దేశంలో మరే రాజకీయ పార్టీకి లేనంత అత్యుత్తమ మహిళాశక్తి బీఆర్ఎస్‌కు ఉందని, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా అది మరింత ద్విగుణీకృతం కావాలని చెప్పారు.పార్టీ పరంగా మహిళా విభాగం ఉన్నదని, ఆ విభాగం కింద మహిళా సైన్యాన్ని ఏర్పాటు చేయాలని, గ్రామగ్రామాన విస్తరించాలని తెలిపారు. పట్టణాలు, వార్డులు, గ్రామీణ స్థాయిలో బీఆర్ఎస్ మహి ళా ప్రతినిధి ఉండాల్సిందేనని తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌వేదికగా ఉద్యమ సమయంలో విద్యార్థి సేనను తయారుచేశామని, తెలంగాణ సోయిని, స్పృహను నరనరాన జీర్ణించుకున్న యువకులు ఎంతోమంది నాయకులుగా ఎదిగిన విషయాన్ని గుర్తుచేశారు. మహిళలు కేం ద్రంగా పార్టీ, ప్రభుత్వ పరంగా అనేక కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. కల్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మి వంటి అనేక కార్యక్రమాలను రూపొందించి అద్భుతంగా ముందుకు పోయామని గుర్తుచేశారు.మహిళలు రాజకీయాల్లోకి వస్తే తిరుగుండదుప్రపంచవ్యాప్తంగా పురుషాధిక్యత ఉన్నదని, మహిళలను చిన్నచూపు చూడటం కొనసాగుతున్నదని, బ్రిటన్ లాంటి దేశంలోనూ 1918 వరకు మహిళలకు ఓటు హక్కు లేదని కేసీఆర్ గుర్తుచేశారు. ప్రధానమంత్రి, రాష్ట్రపతి, స్పీకర్, గవర్నర్లు, ముఖ్యమంత్రులు, హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా ఇలా అనేక రంగాల్లో మహిళలను ఆదరించటంలో భారత దేశ సమాజమే ముందున్నదని తెలిపారు. రేపటి రోజున అది మరింత ఉధృతం కాబోతున్నదని ఉద్బోదించారు. రాజకీయంగా, సామాజికంగా మహిళల భాగస్వామ్యం పెరిగే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని, ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజం, బీఆర్ఎస్ పార్టీ సన్నద్ధం కావాల్సిన అవసరం ఉన్నదని తేల్చిచెప్పారు. భవిష్యత్తులో కులాలు, మతాల ఆధారంగా రాజకీయాల్లో గెలుపోటములు ఉండవని, కేవలం పనిచేసేవాళ్లకే ప్రజలు పట్టం కడతారని, కులమతాల ప్రభావం తగ్గి అద్భుతంగా పనిచేసే మహిళలు రాజకీయాల్లో రాణిస్తారని తెలిపారు. మహిళలు రాజకీయాల్లోకి వస్తే వారికి తిరుగుండదని స్పష్టంచేశారు.

కొత్తనాయకత్వం ఎదగాలి

సమాజంలో మహిళా నాయకత్వం ఎదగాలని కేసీఆర్ ఆకాంక్షించారు. మహిళా రిజర్వేషన్ వల్ల అధికారంలోకి వచ్చినా వారు ఆ అధికారాన్ని సంపూర్ణంగా వినియోగించలేకపోవటం లోపం గా కనిపిస్తున్నదని, దాన్ని అధిగమించాల్సిన అవసరం ఉన్నదని స్పష్టం చేశారు. 'ఒకచోట రిజర్వేషన్ మహిళలకు ఇస్తే.. అక్కడ మహిళలు అందుబాటులో లేకపోవటం వల్ల అక్కడున్న రాజకీయ నాయకుడి భార్యనే సహజంగా అభ్యర్థి అవుతున్నది. మహిళా రిజర్వేషన్ కల్పించటం అంటే ఇది కాదు. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు మరో కుటుంబం నుంచి మహిళ రావాలి. అంతటి మహిళా శక్తిని తయారు చేసుకోవాల్సిన అవసరం ఉన్నది' అని కేసీఆర్ స్పష్టంచేశారు. రాజకీయాల్లో మహిళలు ముందుకెళ్లేలా అస్త్రశస్త్రాలు అందించటమే బీఆర్ఎస్ ధ్యేయమని తెలిపారు. మహిళా రిజర్వేషన్ అమలైతే ఒక్క బీఆర్ఎస్ తరఫునే ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు 60 మం ది అవసరమవుతారని, అలా ప్రతి పార్టీ లో పోటీ చేసే మహిళలు ఎక్కడున్నారని? ప్రశ్నించారు. తాను కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు యూపీఏ పక్షాలైన మాజీ సోషలిస్ట్ పార్టీలు మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించాయని, ఆ సమయంలో 'ఉన్న సీట్లలో 1/3 ఇవ్వాలంటే ఎవరూ ఒప్పుకోరు.. అదనంగా మూడోవంతు పెంచి ఆ సీట్లను మహిళలకు ఇస్తే ఏ సమస్యా ఉండదు' అని నాటి యూపీఏ చైర్‌పర్సన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సూచించిన విషయాన్ని గుర్తుచేశారు.సమాజానికి మహిళే మూలకేంద్రం. మేనేజ్‌మెంట్ స్కిల్సే కాకుండా అనేక విషయాల్లో మహిళలు ముందుంటరు. రేపటి రోజున సమాజంలో రాజకీయంగా వారి పాత్రపెరగబోతున్నది. ఇంటిని నడిపే మహిళకు సమాజాన్ని నడిపే శక్తి ఉంటది.ఇంటర్ స్థాయి నుంచి విద్యార్థినులు, ప్రస్తుత, రిటైర్డ్ ఉద్యోగులు, మహిళా సాహితీవేత్తలు, క్రీడాకారులు సహా వివిధ రంగాల ప్రముఖులను భాగస్వాములను చేసేందుకు వచ్చేనెల (మే)లో విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేస్తం. స్వయం ఉపాధి పొందుతున్న మహిళలను భాగస్వామ్యం చేసే కార్యాచరణను ఎమ్మెల్సీ కవిత సారథ్యంలోని ప్రతినిధి బృందం రూపొందించాలి.

# భారత్‌లో మిడిల్ క్లాస్ వర్గం ఇక కనుమరుగేనా..



ఇంటర్నెట్ డెస్క్: చిన్నప్పుడు బాగా చదువుకోవాలి.. పెద్దయ్యాక మంచి ఉద్యోగం చేయాలి.. పెళ్లి చేసుకోవాలి.. పిల్లల్ని కనాలి.. రిటైర్‌మెంట్‌లోపు ఓ ఇంటిని కొనుక్కుని, పిల్లల బాధ్యతలన్నీ తీర్చేసుకుని కృష్ణారామా అనుకుంటూ వృద్ధాప్యంలో కాలం వెళ్లబుచ్చాలి. వ్యాపారస్తుల విషయాన్ని పక్కన పెడితే.. దాదాపు ప్రతి మధ్య తరగతి వ్యక్తి జీవితం ఇలాగే గడుస్తుంది. గడవాలని కోరుకుంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల్ని ఇదే దృష్టితో పెంచుతారు. ఈ ఫార్ములాను ఉగ్గుపాలతో నూరిపోయడం మొదలెడతారు. అయితే, ఇలా జీతాలపై జీవించే మధ్యతరగతి వర్గం భారత్‌లో కనుమరుగు కానుందని ఓ మార్కెట్ ఎనలిస్టు చెప్పుకొచ్చారు.పోర్టు ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ సంస్థ మార్సెలస్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ వ్యవస్థాపకుడు సౌరభ ముఖర్జియా ఈ పోస్టు పెట్టారు. భారత్‌లో కొత్త ఆర్థిక దశ మొదలైందని అన్నారు. జీతాలపై జీవించే మధ్యతరగతి వర్గం క్రమంగా కనుమరుగైపోతుందని చెప్పారు."ఈ దశాబ్దాన్ని ఒక్క ముక్కలో నిర్వచించాలంటే.. జీతాలిచ్చే ఉపాధి కనుమరుగు కావడమే. మంచి చదువులు చదివి కష్టపడి పనిచేసే వారికి జీతాలు ఇచ్చే ఉద్యోగాలు ఉండవు. ఇది మన తల్లిదండ్రుల తరం నాటి మోడల్. అప్పట్లో ఒక సంస్థ కోసం 30 ఏళ్ల పాటు పనిచేసే ఉపాధి మార్గం కనుమరుగవుతోంది. ఇంతకాలం భారత మధ్య తరగతి వార్గాన్ని అండగా నిలిచిన ఈ వ్యవస్థ ఇకపై ఎక్కువ కాలం మనలేదు" అని ఆయన చెప్పుకొచ్చారు.కష్టపడి పనిచేసే మధ్యతరగతి వర్గానికి అందుబాటులో ఉన్న ఉద్యోగాలను ఇకపై ఆటోమేషన్, ఏఐ భర్తి చేయనున్నాయని తెలిపారు. "వైట్ కాలర్ ఉద్యోగస్థులు చేసే పనులను ఇప్పుడు ఏఐ చక్కబెడుతోంది. గూగుల్‌లో మూడొంతుల కోడింగ్ బాధ్యతలు ఏఐ నిర్వహిస్తోందని ఆ సంస్థ ఇటీవలే ప్రకటించింది. భారతీయ ఐటీ, మీడియా, ఫైనాన్స్ రంగాల్లోనూ ఇదే జరగబోతోంది" అని ముఖర్జియా తెలిపారు. ఆధునిక సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతుండటంతో మధ్యస్థాయి కెరీర్ అవకాశాలు తమ ఉనికినే కోల్పోతున్నాయని అన్నారు. ఈ సమయంలో భారతీయులకు.. ప్రభుత్వం ప్రారంభించిన జన్‌ధన్, ఆధార్, మొబైల్ క్లౌడ్ వంటివి అక్కరకు వస్తాయని చెప్పారు.శాలరీ, స్థిరత్వంపై ప్రజల దృష్టి కోణం కూడా మారాల్సిన అవసరం ఉందన్నారు. "మనకు ఇప్పటివరకూ విజయం అంటే డబ్బే. కానీ ఇది మారాలి. నెలనెలా వచ్చే జీతాలు కాకుండా సంతోషం, మన పని ప్రభావశీలత వంటి అంశాలపై మళ్లాలి" అని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించడమే లక్ష్యంగా తల్లిదండ్రులు పిల్లల పెంపకాన్ని చేపట్టకూడదని అన్నారు. ఆ ఉద్యోగాలు ఇక ఎంతమాత్రం అందుబాటులో ఉండవని తెలిపారు.

## దర్శకుడు కాశ్యప్ తీరుపై సర్వత్రా విమర్శలు

ముంబయి,అయిన దానికి కాని దానికి బ్రాహ్మణులను కించపర్చడం ఈ రోజుల్లో వేలం వెర్రి అయిందని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రముఖ బాలీవుడ్ నిర్మాత , నటుడు అనురాగ్ కాశ్యప్ తమ ఫూలే సినిమా విడుదల నేపథ్యంలో బ్రాహ్మణులను కించపరుస్తూ మాట్లాడటం తీవ్ర నిరసనకు దారితీసింది.ఇంతకు ముందు గ్యాంగ్స్ ఆఫ్ వాసెయ్‌పూర్ వంటి సినిమాలకు దర్శకులు అయిన కాశ్యప్ ఇటీవల తమ ఫూలే సినిమాకు సెన్సార్ బోర్డు అభ్యంతరాల పట్ల మండిపడ్డారు. సెన్సార్ బోర్డు బ్రాహ్మణుల ఆధిపత్యంలో ఉందని, తాను బ్రాహ్మణులపై మూత్ర విసర్జన చేస్తానని దర్శకుడు తిట్టడం వివాదాస్పదం అయింది.ఈ వ్యాఖ్యలపై సర్వత్రా నిరసనలు వెలువడుతున్నాయి.

## ఇగ్నో ప్రొఫెసర్ ఆరోపణలపై సైన్యం విచారణ

శ్రీనగర్, జమ్మూకశ్మీర్‌లో వాహనాల తనిఖీ సమయంలో కొందరు సైనికులు తనపై దాడి చేశారని యూనివర్సిటీ ప్రొఫెసర్ ఒకరు ఆరోపించారు. దీనిపై భారత సైన్యాధికారులు విచారణ చేపట్టారు. రాజౌరీ జిల్లాలో గురువారం రాత్రి ఈ ఘటన చోటుచేసుకుంది. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ ఇగ్నోలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న లియాఖత్ అలీ మరికొందరితో కలిసి ఒక వివాహ వేడుకకు హజరై కలకోట్‌కు తిరిగి వస్తున్నారు. ఆ సమయంలో వాహనాలు తనిఖీ చేస్తున్న ఆర్మీ సిబ్బంది తనపై దాడి చేశారని అలీ ఆరోపించారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా ఒక పోస్టు చేశారు. 'నా కుటుంబంలోను ఎంతోమంది సైన్యంలో ఉన్నారు. అందుకు నేను ఎంతో గర్వపడతాను. కానీ, ఈ రోజు జరిగిన ఘటన ఆ గౌరవాన్ని తగ్గించింది. వారు నా గుర్తింపుకార్డును చూపించమన్నారు. అది చూపించేందుకు కారు దిగుతున్న నాపై అనూహ్యంగా దాడి చేశారు. వారి ఆయుధాలతో నా తలపై కొట్టి గాయపరిచారు. దీనికి వాళ్లు నాకు క్షమాపణ కూడా చెప్పలేదు. సైన్యం మన దేశానికి గర్వకారణం. నాకు న్యాయం జరగాలి' అని ప్రొఫెసర్ పేర్కొన్నారు. తన తలకు ఆరుకుట్లు పడినట్లు ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెల్లడించారు. దీనిపై ఆర్మీ అధికారులు స్పందించారు. ఉగ్రవాద కదలికలపై సమాచారం అందడంతో సైనిక సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలోనే ఈ ఘటన చోటు చేసుకుందని వెల్లడించారు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు- పేర్కొన్నారు. అయితే, తనిఖీ సమయంలో ఆ వ్యక్తి విధుల్లో ఉన్న సిబ్బంది నుంచి ఆయుధాలు లాక్కునేందుకు ప్రయత్నించినట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. ఈ నేపథ్యంలో ఆయన సిబ్బందితో గొడవ పడినట్లు వెల్లడించారు. దీనిపై పూర్తి విచారణ జరిపి, సిబ్బంది ఎవరైనా దురుసుగా ప్రవర్తించినట్లు- తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ ఘటనను పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీ ఖండించారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్మీని కోరారు. జమ్మూకశ్మీర్ భాజపా మాజీ అధ్యక్షుడు రవీందర్ రైనా కూడా దీనిపై స్పందించారు. మన దేశంలో చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. దాడి ఎవరు చేసినా వారు తగిన పర్యవసానాలు ఎదుర్కోక తప్పదని ప్రొఫెసర్‌కు హామీ ఇచ్చారు.

## అందుబాటులోకి శ్రీవారి సేవా టిక్కెట్లు

హైదరాబాద్, కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి భక్తులకు టీటీడీ శుభవార్త చెప్పింది. జులై నెలకు సంబంధించి సుప్రభాతం, అర్చన, అష్టదళ పాదపద్మారాధన ఆర్జిత సేవా టిక్కెట్ల కోటాని విడుదల చేసింది. శనివారం ఈ ఉదయం 10 గంటల నుంచే ఆన్‌లైన్ ద్వారా టికెట్లు- అందుబాటులోకి వచ్చాయి. సేవలో పాల్గొనాలనుకునేవారు ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు- పొందొచ్చు. ఇక, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవల జులై నెల కోటాను సోమవారం ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు. వర్చువల్ సేవలు కోటాను అదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు విడుదల చేయనున్నారు. జులై కోటాకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్లు ఏప్రిల్ 23వ తేదీన ఉదయం 10 గంటలకు విడుదల కానున్నాయి. శ్రీవాణి ట్రస్ట్ టికెట్లు 23వ తేదీ ఉదయం 11 గంటలకు విడుదల కానున్నాయి. వృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఉచిత దర్శనం ఆదే రోజు మధ్యాహ్నం 3 గంటలకు అందుబాటు-లోకి రానున్నాయి.

## కాంగ్రెస్‌లో అసమ్మతి...

హైదరాబాద్: అధికార కాం గ్రెస్‌లో అసమ్మతి రాజుకుంటోంది. మంత్రివ ర్గ విస్తరణ అంశం ఆ పార్టీ నేతల్లో అసహనానికి దారితీస్తున్నది. మంత్రి విస్తరణ ఆలస్యం అవుతుండటంతో ఆశావహుల మధ్య మాట ల తూటాలు పేలుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ లో అసమ్మతి స్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణ రాష్ట్ర రాజకీయాలలో హాట్ టాపిక్‌గా మారింది. కేబినెట్ విస్తరణ ఆలస్యం కావడం పట్ల కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ప్రేమ్‌సాగం రావు,మల్‌రెడ్డి రం గారెడ్డి, వివేక్ వెంకటస్వామి ఇప్పటికే తమ అసంతృప్తి వ్యక్తం చేయగా.. తాజాగా మరికొందరు అదేబాట పట్టారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో తనకు మంత్రిపదవి రాకుం డా సీనియర్ నేత జానారెడ్డి అడ్డుకున్నారం టూ మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ లో తీవ్ర దుమారాన్ని లేపాయి. అదే విధంగా చెన్నూరు ఎంఎల్ఏ వివేక్ వెంకటస్వామి కుటుంబంపై మంచిర్యాల ఎంఎల్ఏ ప్రేమ్‌సాగర్ రావు చేసిన వ్యాఖ్యలు, తనకు మంత్రి పదవి దక్కకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయన్న ఆయన వ్యాఖ్యలు కలకలం రేపాయి. హెలికాప్టర్ లేకుండా నల్లగొండ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బయట అడుగు పెట్టడం లేదని మరో మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించడం, తనకు మంత్రిపదవి దక్కకపోతే తాను కాం గ్రెస్ రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎంఎల్ఏ మల్‌రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చకు దారితీసింది. తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి కొట్టిపారేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తాను దశాబ్దకాలం ఒంటరిగా పోరాటం చేశానని, కాంగ్రెస్ అంటే జీవన్ రెడ్డి అనే విధంగా జిల్లాలో పార్టీని బలోపేతం చేశానని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వి.హనుమంతరావు తర్వాత తానే సీనియర్ నాయకుడినని, జానారెడ్డి కూడా తన కంటే నాలుగేళ్ల తర్వాత పార్టీలోకి వచ్చారని వెల్లడించారు. అయితే పార్టీలో సీనియారిటీకి స్థానం ఏమిటనే బాధ తనలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు సీనియర్లు వారి అభిప్రాయాలను మాట్లాడి ఉండవచ్చని అన్నారు.

కొనసాగుతున్న వాయిదాల పర్వం

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణలో వాయిదాల పర్వం కొనసాగుతూనే ఉంది. గత 16 నెలలుగా మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఉత్కంఠకు.. హైకమాండ్ తెరదించబోతోందనుకుంటే, ఆశావహులకు మరోసారి నిరాశే ఎదురవుతోంది. పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో.. విస్తరణ ప్రక్రియను కొన్నాళ్లు వాయిదా వేయడమే మంచిదని ఏఐసిసి భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రిమండలిలో మరో ఆరుగురికి అవకాశం ఉండగా, ఆశావహుల సంఖ్య మాత్రం అందుకు రెండింతలు ఉన్నట్లు సమాచారం. జిల్లాలు, సామాజిక సమీకరణలు బేరీజు వేసుకుని ఆరు మంత్రి పదవులు కేటాయించడం కాంగ్రెస్ అధిష్టానానికి ఇబ్బందిగా మారింది. అందుకే ఈ వ్యవహారంలో మంత్రివర్గ విస్తరణ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఆచితూచి వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.కేబినెట్‌లో సామాజిక సమతుల్యత కీలకంగా మారినట్లు తెలుస్తోంది. బిసి,ఎస్‌సి, ఎస్‌టి సామాజిక వర్గాలకు చెందిన ఎంఎల్‌ఏలు తమ సామాజికవర్గానికి అవకాశం కల్పించాలని కోరుతూ ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానా నికి లేఖలు రాశారు. దాంతో మంత్రివర్గ విస్తరణను మరింత సంక్లిష్టంగా మారినట్లు సమాచారం.

# ఈసీ కాదు.. ముస్లిం కమిషనర్.. బీజేపీ ఎంపీ వివాదాస్పద వ్యాఖ్యలు




ఢిల్లీ: ఇటీవలి కాలంలో బీజేపీ ఎంపీలు తరచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. దీంతో, ఎంపీల వ్యాఖ్యల దుమారం హైకమాండ్‌కు తలనొప్పిగా మారింది. ఇంతకుముందు, సుప్రీంకోర్టే చట్టాలు చేస్తే ఇక పార్లమెంటు భవనాన్ని మూసుకోవాల్సిందే అంటూ నిశికాంత్ దూబే చేసిన వ్యాఖ్యల వేడి తగ్గకముందే.. మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.తాజాగా మాజీ చీఫ్ ఎన్నికల కమిషనర్ ఎస్‌వై ఖురేషీపై బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో దూబే మాట్లాడుతూ..'ఖురేషీ సీఈసీగా ఉన్నప్పుడు జార?ండ్‌లోని సంతాల్ పరగణాలో బంగ్లాదేశ్ చొరబాటుదారులకు ఓటర్ గుర్తింపు కార్డులు ఇచ్చారు. ఆయన ఎన్నికల కమిషనర్ కాదు.. ముస్లిం కమిషనర్. చరిత్ర ప్రకారం క్రీ.శ 712 సంవత్సరంలో దేశంలోకి ఇస్లాం ప్రవేశించిందని, అప్పటిదాకా ఈ భూభాగం అంతా హిందువులు, గిరిజనులు, జైనులు, బౌద్ధులదే. అంతేకాదు, దేశాన్ని ఐక్యంగా ఉంచండి. చరిత్రను చదవండి. అప్పట్లో దేశాన్ని విభజించి పాకిస్థాన్‌ను సృష్టించారు. ఇకపై విభజన ఉండదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. అయితే,ర నిశికాంత్ దూబే జార?ండ్‌లోని గోడ్డా లోక్‌సభ నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు.ఇదిలా ఉండగా.. అంతకుముందు సుప్రీంకోర్టును టార్గెట్ చేసిన దూబే సంచలన వ్యాఖ్యలు చేశారు. సుప్రీంకోర్టే చట్టాలు చేస్తే ఇక పార్లమెంటు భవనాన్ని మూసుకోవాల్సిందే అన్నారు. పార్లమెంటు శాసనాధికారాల్లోకి న్యాయస్థానాలు చొరబడుతున్నాయని, చట్టసభ్యులు చేసిన చట్టాలను కొట్టివేస్తున్నాయని విమర్శించారు. జడ్జీలను నియమించే అధికారం ఉన్న రాష్ట్రపతికే సుప్రీంకోర్టు ఆదేశాలిస్తోందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో అధికరణం 368 ప్రకారం చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందన్నారు. ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వగలదని, పార్లమెంటుకు మాత్రం కాదని తెలిపారు. పార్లమెంటు ఆమోదించిన వక్ఫ్ (సవరణ) బిల్లు రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన అనేక పిటిషన్లను సుప్రీంకోర్టు విచారిస్తున్న నేపథ్యంలో ఆయన ఇలా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# మా ప్రయోజనాలపై దాడి చేస్తే ఊరుకోం..అమెరికాకు చైనా హెచ్చరిక

వాషింగ్టన్,అగ్రరాజ్యం అమెరికా, చైనా మధ్య ట్రేడ్ వార్ ఇంకా అలాగే ఉంది. క్రమంగా ఇది పెరుగుతుంది కానీ, తగ్గడం లేదు. అంతేకాదు తమపై సుంకాలు విధించిన అమెరికాపై చైనా ప్రపంచ వాణిజ్య సంస్థకు కంప్లైంట్ చేసింది. ఇదే పరిస్థితి ఇతర దేశాలకు కూడా వచ్చే అవకాశం ఉంది గుర్తు చేసింది. ఈ క్రమంలో మిగతా దేశాలు కూడా ఈ అంశంపై కలిసి కట్టుగా పోరాడాలని వెల్లడించింది. దీనిపై అన్నీ దేశాలు ఐక్యంగా ఉంటేనే ఈ సుంకాల పరిమితిపై ఒక నిర్ణయం వచ్చే అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేసింది.

ఆధిపత్య రాజకీయాలు

దీంతోపాటు అమెరికా ఇతర దేశాల విషయంలో చైనా ప్రయోజనాలకు హానిచేసేలా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంటే ఊరుకునేది లేదని వెల్లడించింది. తాము దృఢమైన, పరస్పర చర్యలతో స్పందిస్తామని స్పష్టం చేసింది. ఇలాంటి ఒప్పందాలను గట్టిగా వ్యతిరేకిస్తామని చెనా చెప్పింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలో తన మిత్రదేశాలను చైనాతో వాణిజ్య సంబంధాలను తగ్గించమని ప్రోత్సహిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. వీటికి ప్రతిఫలంగా సుంకాల నుంచి రాయితీలు, వాణిజ్య ప్రత్యేకాధికారాలు వంటివి అందిస్తున్నట్లు సమాచారం. చైనా దీనిని ఆధిపత్య రాజకీయాలు, ఏకపక్ష బెదిరింపులుగా అభివర్ణించింది. ఇది ప్రపంచ వ్యాపార విధానానికి పెద్ద ముప్పని అభిప్రాయ వ్యక్తం చేసింది.



ప్రస్తుతం చైనాపై సుంకాలు

2025 ఏప్రిల్ 15న, ట్రంప్ ప్రభుత్వం చైనా దిగుమతులపై కొత్తగా అనేక రకాల సుంకాలను విధించింది. వీటిలో 125% పరస్పర సుంకం, 20% ఫెంటానిల్ సంక్షోభానికి ప్రతిస్పందనగా, 7.5% నుంచి 100% వరకు సెక్షన్ 301 ప్రకారం వంటివి ఉన్నాయి. చైనా కూడా దీనిపై స్పందించింది. ఆ క్రమంలో అమెరికా వస్తువులపై అదే రీతిలో 125% సుంకాలు విధించింది. ఇదే సమయంలో ఈ దేశాల మధ్య ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని ఆయా వర్గాలు చెబుతున్నాయి. కానీ అవి ఫలప్రదమవుతాయా? లేదా మరోసారి ఉద్రిక్తతలకే దారి తీస్తాయా అనేది చూడాలి మరి.

# కేంద్రమంత్రి సంచలన ఆరోపణలు...

ఛండీగఢ్: తన హత్యకు ఖలిస్థానీలు కుట్రలు చేస్తున్నారని కేంద్రమంత్రి రవనీత్ సింగ్ బిట్టూ సంచలన ఆరోపణలు చేశారు. రాడికల్ ప్రచారకుడు, ఎంపీ అమృత్‌పాల్ సింగ్ నడిపిస్తున్న 'వారిస్ పంజాబ్ దే' సంస్థతో సంబంధమున్న ఖలిస్థానీ మద్దతుదారులే తన హత్యకు ప్లాన్ చేశారని చెప్పుకొచ్చారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి.తాజాగా, రైల్వేశాఖ సహాయ మంత్రి రవనీత్ సింగ్ బిట్టు మాట్లాడుతూ.. పంజాబ్‌లోని రాజకీయ నాయకులకు ఖలిస్థానీ మద్దతుదారుల నుంచి ప్రమాదం పొంచి ఉంది. పలువురు నేతల హత్యకు వారు ప్లాన్ చేస్తున్నారు. ఖలిస్తానీల ప్లాన్ గురించి సోషల్ మీడియాలో లీకైన కొన్ని స్క్రీన్ షాట్ల ద్వారా ఈ విషయం నాకు తెలిసింది. ఎంపీ అమృత్‌పాల్ సింగ్ నడిపిస్తున్న 'వారిస్ పంజాబ్ దే' సంస్థతో సంబంధమున్న ఖలిస్థానీ మద్దతుదారులే ఇందులో ఉన్నారు. నాతో పాటుగా మరికొంతమంది రాజకీయ నాయకుల ప్రాణాలకు కూడా ఖలిస్థానీయుల నుంచి ముప్పు పొంచి ఉంది' అంటూ వ్యాఖ్యలు చేశారు.ఇదే సమయంలో.. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాపై కూడా వారిస్ పంజాబ్ దే నాయకులు కక్ష పెంచుకున్నారని ఆరోపించారు. జాతీయ భద్రతా చట్టం కింద అమృత్‌పాల్ నిర్బంధం మరో ఏడాది పొడిగించడమే ఇందుకు కారణమని చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని కేంద్రం తీవ్రంగా పరిగణిస్తోందని వెల్లడించారు. అందుకే ఈ గ్రూపుతో సంబంధం ఉన్న ఖలిస్తానీ



శక్తులను పంజాబ్ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.అయతే, గతంలో దిబ్రుగఢ్ జైలులో ఉన్న అమృత్‌పాల్ సింగ్ సహచరులను పంజాబ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. ఇది ప్రధాన కుట్రదారుడిగా అమృత్‌పాల్ పాత్రపై అనుమానాలను మరింత బలపరుస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కార్యకర్తలుగా మారువేషంలో ఉన్న నేరస్థుల పట్ల పంజాబ్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కోరారు.

# హస్తవ్యస్తం...కరీంనగర్‌లో గందరగోళంలో కాంగ్రెస్ శ్రేణులు



కరీంనగర్:రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఆ పార్టీ శ్రేణులు తమది అధికార పార్టీ అనే భావనలోనే లేరు. ఈ నియోజక వర్గంలో ఎమ్మెల్యే బీఆర్ఎస్‌కు చెందిన వారు కాగా, ఎంపీ బీజేపీ నుంచి గెలిచారు. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజక వర్గ ఇన్‌చార్జిలు సొంత నిర్ణయాలు తీసుకునే పరిస్థితిలో లేక ఉత్సవ విగ్రహాలుగా మారారనే భావన పార్టీ శ్రేణుల్లో నెలకొన్నది. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని నియమించినా జిల్లా మంత్రి ఎవరన్నది మాత్రం బేతాళ ప్రశ్నగా మారింది. ఉమ్మడి జిల్లా పరిధిలో పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు ఇద్దరు మంత్రులుగా ఉండగా, ఈ ఇద్దరు కూడా రాజకీయ ఆధిపత్యం కోసం పోటీపడుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అధిష్ఠానం ఏ విషయం తేల్చకపోవడంతో పార్టీ ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తల పరిస్థితి అడకత్తెరలో పోక చెక్కలా మారిందని వాపోతున్నారు.

ఎవరికి వారే..

ఒకరి వద్దకు వెళితే మరొకరికి కోపం, ఒకరిని కలిసినట్లు మరొకరికి తెలిస్తే రాజకీయంగా కార్డు కట్ అవుతుందనే భయంతో మెదలాల్సిన పరిస్థితి ఉంది. నామినేటెడ్ పదవుల భర్తీ లేదు, మంచికి, చెడుకు కార్యకర్తలను పట్టించుకునే వారు లేరు. అధికార పార్టీలో ఉన్నారనే భావనతో ఏ అధికారి వద్దకైనా ఏ పనికోసమైనా వెళ్లే పరిస్థితి లేదు. దీంతో తాము అధికార పార్టీలోనే ఉన్నామా, తమ ప్రభుత్వమే అధికారంలో ఉందా అనే పరిస్థితిలో కాంగ్రెస్ కార్యకర్తలు కొట్టుమిట్టాడుతున్నారు. సుడా చైర్మన్‌గా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిని ముఖ్యమంత్రి నియమించారు. ఈ నియామకం వెనుక మరో మంత్రి శ్రీధర్‌బాబు హస్తం ఉందనే కారణంతో మంత్రి పొన్నం ప్రభాకర్ దానిని వ్యతిరేకించారు. తన నియామకం తర్వాత మంత్రిని కలవడానికి వెళితే నరేందర్‌రెడ్డితో సానుకూలంగా వ్యవహరించలేదని తెలిసింది. ఇప్పటికీ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొంటున్న కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఆయనకు ఇవ్వడం లేదని, చివరికి అధికారిక కార్యక్రమాల్లో కూడా వేదిక పంచుకునే పరిస్థితి లేకుండా పోయిందని కార్యకర్తలు అంటున్నారు. గ్రం?థాలయ సంస్థ చైర్మన్ పరిస్థితి అలాగే ఉంది. సత్తు మల్లేశంను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ పదవిలో నియమించారు. ముఖ్యమంత్రి అనుచరుడిగా సత్తు మల్లేశానికి పేరుంది. ఆయన నియామకంపై కూడా మంత్రి పొన్నం సుముఖంగా లేరని, ఇద్దరి మధ్య సఖ్యత అంతంత మాత్రంగానే ఉందని ప్రచారం జరుగుతున్నది. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న పురమల్ల శ్రీనివాస్ మంత్రి పొన్నం అనుచర వర్గం నుంచి దూరమయ్యారు. తనకు నియోజకవర్గ ఇన్‌చార్జిగా స్వతంత్రంగా వ్యవహరించే అవకాశం ఇవ్వడం లేదని విమర్శించారు. కరీంనగర్ నియోజక వర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఏ కార్యక్రమంలో పాల్గొన్నా వీరంతా వాటికి దూరంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొన్నది.

మంత్రి వర్సెస్ మంత్రి

శ్రీధర్‌బాబు నియోజకవర్గం పెద్దపల్లి జిల్లాలో ఉండగా మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గం హుస్నాబాద్ సిద్దిపేట జిల్లాలో ఉంది.ఆ నియోజక వర్గానికి సంబంధించిన రెండు మండలాలు కరీంనగర్ జిల్లాలో ఉన్నాయి. సాంకేతికంగా జిల్లా మంత్రిగా వ్యవహరించే అవకాశంతో పొన్నం ప్రభాకర్ జిల్లా మంత్రిగా ఉంటున్నారు.ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు శ్రీధర్‌బాబు మంత్రిగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో నియోజకవర్గంలో విస్తృత సంబంధాలను ఏర్పరచుకున్నారు. ఆ సంబంధాల నేపథ్యంలో పార్టీ శ్రేణులు అవసరాల కోసం ఆయన వద్దకు వెళితే ఆయన వర్గీయులుగా ముద్ర వేస్తున్నారని వాపోతున్నారు.ఈ పరిస్థితుల్లో కరీంనగర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ నేతల్లో, శ్రేణుల్లో గందరగోళ పరిస్థితి నెలకొన్నది.

పరిస్థితి మార్చాలని..

తమను ఈ పరిస్థితి నుంచి తప్పించేదెవరు అని అందరూ ఆందోళనలో ఉండగా, కొందరు సీనియర్లు కొత్త రాజకీయాలకు తెరతీశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నా కరీంనగర్ నియోజక వర్గంలో పార్టీ ఉండి లేని మాదిరిగా తయారైంది. పార్టీ అభ్యర్థులు జిల్లా కేంద్ర నియోజక వర్గంలో అసెంబ్లీకి నాలుగు సార్లు, పార్లమెంట్‌కు మూడు సార్లు ఓడిపోయారు. ప్రస్తుత పరిస్థితుల్లో కరీంనగర్ కార్పొరేషన్‌లోనూ ఎటువంటి ప్రభావం చూపించలేమనే భావన ఆ పార్టీ వర్గాల్లో ఉంది. ఈ పరిస్థితిని చూసి కొందరు సీనియర్లు కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకు వచ్చేందుకు ఏదో ఒక ప్రయత్నం చేయాలని ఇక్కడ నెలకొన్న పరిస్థితిని సమగ్రంగా అధిష్ఠానం దృష్టికి తీసుకు వెళ్లి మార్పు కోసం ప్రయత్నించాలని భావిస్తున్నట్లు తెలిసింది. మాజీ ఎమ్మెల్సీ, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రెండు రోజుల క్రితం కరీంనగర్‌లో సమావేశమై ఈ విషయమై చర్చించారని, సమావేశంలో పాల్గొన్న వారు రాజకీయంగా పోటీ చేసే ఆసక్తిని ప్రదర్శించక పోగా కేవలం పార్టీ పరిస్థితిని మెరుగు పర్చేందుకే ఈ భేటీ ఏర్పాటు చేశామని సమాచారం. మంత్రుల మధ్య విభేదాలు తొలగించేందుకు చర్యలు తీసుకుని ఎవరో ఒకరికి ఇన్‌ఛార్జి బాధ్యలు అప్పగించి నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిని మెరుగు పర్చాలని బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణుల్లో చైతన్యం నింపి స్థానిక సంస్థల ఎన్నికల నాటికి గెలుపు దిశగా పయనించేందుకు సన్నద్ధం చేయాలని ఈ భేటీలో వారు అభిప్రాయ పడ్డట్లు సమాచారం. మొదటి నుంచి పార్టీలో పనిచేస్తూ వస్తున్న సీనియర్లను గుర్తించి వారికి వివిధ పదవుల నియామకంలో అవకాశాలు కల్పించాలని, గెలిచే అవకాశాలు ఉన్న వారిని పోటీలో దింపేందుకు పార్టీ చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు తెలిసింది. పార్టీ పదవులను సమన్వయంతో వ్యవహరించే వారికి ఇవ్వాలని వారు ప్రతిపాదించాలని సూత్రప్రాయంగా అభిప్రాయపడ్డారని సమాచారం. వారం, పది రోజుల్లో సుమారు యాభై మంది నేతలతో మరో సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిసింది. విస్తృత స్థాయిలో ఈ విషయాలపై చర్చించి ఒక సమగ్రమైన నివేదికను తయారు చేసి కరీంనగర్‌లో కాంగ్రెస్‌కు పునర్వైభవం తీసుకు వచ్చేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని కోరుతూ అధిష్ఠానానికి సమర్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రిని, టీపీసీసీ అధ్యక్షుడిని, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జిని కలిసిన తర్వాత ఈ విషయాలపై చర్చించాలని, నివేదికను వారికి సమర్పించాలనుకుంటున్నట్లు తెలిసింది.

# వదినమ్మకు చెప్పారా? అసలు ఒప్పుకుంటుందా?




ముంబై:మహారాష్ట్ర రాజకీయాల్లో చోటు చేసుకున్న ఓ పరిణామం.. దేశవ్యాప్తంగా ఆసక్తికరమైన చర్చకు దారి తీసింది. రెండు దశాబ్దాలుగా రాజకీయ విరోధులుగా ఉన్న సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రేలు కలిసి పోనున్నారనేది ఆ వార్త సారాంశం. అయితే ఈ కలయిక ప్రచారాన్ని బీజేపీ ఇప్పుడు ఎద్దేవా చేస్తోంది.ముంబై: యూబీటీ సేన-ఎంఎన్ఎస్ పొత్తు అవకాశాలపై ఓ హిందీ న్యూస్ ఛానెల్ పాడ్‌కాస్ట్‌లో మహారాష్ట్ర మంత్రి, బీజేపీ నేత నితీశ్ నారాయణ్ రాణే ఈ పొత్తుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. " ఎంఎన్ఎస్‌తో థాక్రే శివసేన చేతులు కలపబోతోందా?. ఈ విషయంలో తన భార్య రష్మీ థాక్రే అనుమతి తీసుకున్నారో లేదో?. ఈ విషయాన్ని ఉద్ధవ్ థాక్రేను మీరే(న్యూస్ యాంకర్‌ను ఉద్దేశించి..) అడగాలి. ఇలాంటి నిర్ణయాల్లో ఆమె భాగస్వామ్యమే ఎక్కువ అనే విషయం ఆయన మరిచిపోవొద్దు" అంటూ వ్యంగ్యంగా మాట్లాడారు.శివసేన నుంచి రాజ్ థాక్రే నిష్క్రమణకు రష్మీనే కారణమన్న రాణే.. ఆ సమయంలో సోదరుల మధ్య ఎలాంటి విభేధాలు లేవనే విషయాన్ని ప్రస్తావించారు. మహారాష్ట్ర ప్రజలు మయూతీ కూటమికి అఖండ విజయం కట్టబెట్టారని.. కాబట్టి ఎంఎన్ఎస్, యూబీటీ శివసేన పొత్తు పెట్టుకున్నా.. పెట్టుకోకపోయినా.. ఇక్కడి రాజకీయాల్లో ఎలాంటి ప్రభావం చూపించబోదని నితీశ్ రాణే అన్నారు.ఈ క్రమంలో ఏక్‌నాథ్ షిండే-రాజ్ థాక్రే విందు సమావేశంపైనా రాణేకు ప్రశ్న ఎదురైంది. షిండేకు బాల్ థాక్రే కుటుంబానికి దశాబ్దాల నుంచి మంచి సంబంధాలు ఉన్నాయి. పైగా రాజ్ థాక్రేను బాల్ థాక్రేకు అంశగా షిండే భావిస్తుంటారు. అంతేగానీ వాళ్ల భేటీ రాజకీయ ప్రాధాన్యం సంతరించుకున్నది కాదు అని రాణే అన్నారు. మహారాష్ట్ర ప్రజలు, మరాఠీ భాష ప్రయోజనాల కోసం ఉద్ధవ్ థాక్రేతో కలిసి పని చేసేందుకు సిద్ధమని ఎంఎన్ఎస్ అధినేత రాజ్ ఠాక్రే ఇటీవల ప్రకటించారు. ఇందుకు ఉద్ధవ్ థాక్రే కూడా సానుకూలంగా స్పందించడంతో ఇరువురు ఏకం కానున్నారనే వార్తలు విస్తృతమయ్యాయి. అయితే దీనిపై తాజాగా యూబీటీ సేన ఎంపీ సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. రాజకీయ పొత్తుకు సంబంధించి ఎటువంటి సంప్రదింపులు జరగలేదని, కేవలం వీరి మధ్య భావోద్వేగ చర్చలు మాత్రమే జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

# ట్రంప్ కు నిరసన సెగలు .. 50 రాష్ట్రాలలోనూ ఆందోళనలు

వాషింగ్టన్ : అమెరికాను మరోసారి గొప్ప దేశంగా మారుస్తానంటూ రెండోసారి అధికారంలోకి వచ్చిన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసనలు ఊపందుకుంటున్నాయి. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న విధానాలు అమెరికన్లకు ఎంతమాత్రం నచ్చడం లేదు. ట్రంప్ తీరును మెజార్టీ జనం తప్పుపడుతున్నారు. అమెరికాను నాశనం చేయొద్దని కోరుతున్నారు. అమెరికాలో రాచరికం లేదు, ట్రంప్ రాజు కాదు అంటూ జనం గొంతెత్తి నినదిస్తుండడం గమనార్హం. ట్రంప్‌కు వ్యతిరేకంగా ఆదివారం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరిగాయి. జనం వీధుల్లోకి వచ్చి అధ్యక్షుడికి వ్యతిరేకంగా గొంతు విప్పారు. ప్లకార్డులు ప్రదర్శించారు. వైట్‌హౌస్ ఎదుట, టెస్లా కార్యాలయాల వద్ద, నగరాల్లోని ప్రధాన సెంటర్లలో జనం పెద్ద ఎత్తున గుమికూడారు. ట్రంప్ వ్యవహార శైలిపై ఆగ్రహం వెళ్లగక్కారు. చాలాచోట్ల ర్యాలీలు జరిగా యి. ఈ నిరసన ఉద్యమం 50501 గా పేరు పొందింది. బీ50 నిరసనలు, 50 రాష్ట్రాలు, ఒక ఉద్యమం అనేదే దీని అర్థం. సరిగ్గా 250 ఏళ్ల క్రితం అమె రికాలో ఇదే రోజు విప్లవ యుద్ధం ఆరంభమైంది.

బ్రెగో గార్సియాను వెనక్కి రప్పించాలి

ప్రభుత్వ ఉద్యోగాల్లో కోతలు విధించడానికి, ప్రభుత్వ ఖర్చులు తగ్గించడానికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ(డోజ్) పేరిట ట్రంప్ ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యవస్థ పట్ల అమెరికన్లు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఆదివారం నాటి ప్రజాందోళనల్లో ఇది స్పష్టంగా కనిపించింది. ఎల్‌సాల్వెడార్ దేశానికి చెందిన బ్రెగో గార్సియా అనే వ్యక్తిని ప్రభుత్వం ఇటీవల బలవంతంగా స్వదేశానికి పంపించింది. ఈ ఉదంతాన్ని అమెరికన్లు తప్పుపట్టారు. గార్సియాను తిరిగి అమెరికాకు రప్పించాలని డిమాండ్ చేశారు. ట్రంప్‌ను ఎల్‌సాల్వెడార్‌కు



తరిమేయాలంటూ కొందరు తేల్చిచెప్పారు. ప్రజల నిరసనలు చాలావరకు శాంతియుతంగానే జరిగాయి. ఎక్కడైనా అవాంఛనీయ ఘటనలు జరిగినట్లు తెలియరాలేదు.నో కింగ్స్ అని రాసి ఉన్న ప్లకార్డులు జనం ప్రదర్శించారు. ట్రంప్ రాచరిక పోకడలు ప్రదర్శిస్తున్నారంటూ పరోక్షంగా మండిపడ్డారు. ట్రంప్ పనితీరుకు 45 శాతం సానుకూలత . మొదటి త్రైమాసికంలో ట్రంప్ పనితీరు పట్ల ఇటీవల నిర్వహించిన గ్యాలప్ సర్వేలో 45 శాతం మంది సానుకూలత వ్యక్తం చేశారు. తొలిసారిగా ఆయన అధ్యక్షుడైనప్పుడు తొలి త్రైమాసికంలో ఆయన పనితీరుకు 41 శాతం మంది అనుకూలంగా ఓటేశారు. అంటే ఈసారి ప్రజాదరణ కొంత పెరిగినట్లు స్పష్టమవుతోంది. కానీ, 1952 నుంచి 2020 దాకా అధ్యక్షులుగా పనిచేసిన నేతల తొలి త్రైమాసికం పనితీరుకు సగటున 60 శాతం జనామోదం లభించింది. అంటే వారితో పోలిస్తే ట్రంప్ వెనుకబడే ఉన్నారు. ఆయన జనవరిలో అధ్యక్ష బాధ్యతలు చేపట్టినప్పుడు అప్రూవల్ రేటింగ్ 47 శాతంగా ఉన్నట్లు ఒక సర్వేలో తేలింది. అది ఇప్పుడు 43 శాతానికి పడిపోయింది.

# మాజీ డీజీపీ హత్య వెనుక మిస్టరీ ఇదే..!

బెంగళూర్ :కర్ణాటక మాజీ డీజీపీ ఓం ప్రకాష్ హత్య దేశ వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఆదివారం పోలీసులు సంఘటనాస్థలికి చేరుకోగానే ఓం ప్రకాష్ రక్తపుమడుగులో ఉన్నారు.కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. తాజాగా హత్య మిస్టరీని పోలీసులు ఛేదించారు. భార్య పల్లవి.. కుమార్తె చంపినట్లుగా పోలీసులు తేల్చారు.ఈ మధ్య కాలంలో ఇంట్లో గొడవలు తారాస్థాయికి చేరుకున్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఆస్తి విషయంలో కుటుంబ సభ్యుల మధ్య గొడవలు జరుగుతున్నాయని పోలీసులు కనుగొన్నారు. అయితే చావుబతుకుల మధ్య రక్తపుమడుగులో ఉన్నప్పుడు తనను కాపాడాలంటూ 15 నిమిషాలు ఓం ప్రకాష్ వేడుకున్నారు. కానీ భార్య, కుమార్తె ఏ మాత్రం కాపాడే ప్రయత్నం చేయలేదని పోలీసులు తెలిపారు. ఇక ఘటనాస్థలిలో రెండు కత్తులు, ఒక బాటిల్ స్వాధీనం చేసుకున్నారు. హత్య చేశాక.. ఘటనాస్థలిలో కారం పొడి చల్లేశారు. ఆయుధాలపై కూడా కారం చల్లారు.ఇక ఓం ప్రకాష్‌ను చంపేశాక.. ఆ రాక్షసుడిని చంపేశానంటూ భార్య పల్లవి విల్లా బయటకు వచ్చి పెద్ద పెద్దగా కేకలు వేసింది. దీంతో అక్కడ వారంతా షాక్‌కు గురయ్యారు. గత వారం రోజులుగా ఆస్తి గొడవలు ఎక్కువైనట్లుగా తెలుస్తోంది. 3 రోజుల క్రితం ఓం ప్రకాష్ భార్య పల్లవి ఐపీఎస్ ఫ్యామిలీ వాట్సప్ గ్రూప్‌లో పెట్టిన మెసేజ్ సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. ఇంట్లో భర్త తుపాకీతో తిరుగుతున్నాడని.. తనను, కుమార్తెను చంపేస్తానని బెదిరిస్తున్నాడని మెసేజ్‌లో వాపోయింది. భర్తపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేసింది. కానీ ఇంతలోనే ఓం ప్రకాష్ హత్యకు గురయ్యాడు.ఇక ఓం ప్రకాష్‌ను చంపేశాక



భార్యనే పోలీసులకు సమాచారం ఇచ్చింది. హెచ్ఎస్ఆర్ లేఅవుట్‌లోని నివాసానికి పోలీసులు వచ్చారు. చాలా సేపు డోర్లు ఓపెన్ చేయలేదు. మొత్తానికి లోపలికి వెళ్లి చూడగా హత్యకు గురైనట్లుగా గుర్తించి పోస్టుమార్టానికి తరలించారు.ఓం ప్రకాష్ స్వస్థలం బీహార్ రాష్ట్రంలోని చంపారన్. 1981 బ్యాచ్ ఐపీఎస్ అయిన ఈయన బళ్లారిలోని హరపనహళ్లీలో ఏఎస్పీగా కెరీర్ ప్రారంభించారు. శివమొగ్గ, ఉత్తర కన్నడ, చిక్క మగళూర్ జిల్లాల్లో ఎస్పీగా పనిచేశారు. ఆయన తన సర్వీసులో కర్ణాటక విజిలెన్స్ సెల్ ఎస్పీ, లోకాయుక్తలో పదవులు, అగ్నిమాపక సేవల డీఐజీ, సీఐడీ ఐజీపీ వంటి కీలక పదవులను నిర్వహించారు. 1993 భత్కర్ మత అల్లర్లలో ఆయన కీలక పాత్ర పోషించారు. 2015లో డీజీపీ అండ్ ఐజీపీగా బాధ్యతలు స్వీకరించారు. 2017లో పదవీ విరమణ చేశారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com